స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 310 * హైదరాబాద్ 2-12-62 ఆదివారం * 6 పేజీలు 10 నయాపైసలు

తెలుసుకోండి! అమ్మకమునకు సిద్ధముగా నున్నవి!!
"దాచేపల్లి" డైరీలు - 1963

లాయర్స్ -	రు. 5-00	జూనియర్ పాకెట్	రు. 1-30
ప్రిమియర్ - (1)	రు. 2-50	జెమ్ -	రు. 1-30
ప్రిమియర్ - (2)	రు. 2-25	మెమో - (1)	రు. 1-10
జూ॥ ప్రిమియర్	రు. 1-75	మెమో - (2)	రు. 0-85
పాకెట్ -	రు. 1-50	టేబుల్ -	రు. 0-90
		ఎంగేజ్‌మెంట్ పాడ్	రు. 0-75

వివరాలకు: దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్సు
నిజాం(హైదరాబాదు - హైదరాబాదు - వరంగల్లు.

101604

చైనా పేర్కొనే "అధీనప్రాంత రేఖ"ని అంగీకరింప జాలం

చౌ ఎన్ లేకు ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

1962 సెప్టెంబర్ 8వ తేదీ నాటి యథాస్థితికి అంగీకరించాలని డిమాండు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఇండియా - చైనా సరిహద్దులో "పశ్చిమ, మధ్యమ, తూర్పు విభాగములందు 1959 నవంబరు 7వ తేదీన తన అధీనములోకింద ఉన్న ప్రాంతపు రేఖ" అని చైనా చేస్తున్న వర్ణన; ప్రాథమిక పోరాట విరమణ సంప్రదింపుల ముసుగుతో వేస్తున్న ఎత్తులు 1962 అక్టోబరు 20వ తేదీనుండి భారత సైన్యాలపై పెద్ద పెట్టున దాడి చేసి ఆక్రమించుకున్న భూభాగాన్ని తన స్వంతము చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నమేనని ప్రధాని నెహ్రూ చైనా ప్రధాని ఇటీవలి లేఖకు ఇచ్చిన సమాధానములో తెలిపారు.

భారత ప్రభుత్వము ఈ ఎత్తులకు ప్రయత్నాలకు లొంగబోదన స్పష్టం చేశారు ప్రధాని నెహ్రూ.

అక్టోబర్ 24నాటి మూడు అంశాల ప్రతిపాదన నవంబరు 21 నాడు చేసిన పోరాట విరమణ ప్రతిపాదనలు 1959 నవంబరు 7వ తేదీనాడు కాని లేక 1962 సెప్టెంబర్ 8వ తేదీకి ముందుగాని తన ఆక్రమణ క్రింద లేని భూభాగాల కాలేయడానికి వేసిన పన్నాగమే అని నెహ్రూ తెలిపారు.

చైనా మూడు అంశాల ప్రతిపాదనలు చౌ ఎన్ లే పలుమారులు వ్రాసిన లేఖలలో తెలిపిన సూత్రాలనే ఉల్లంఘించేవిగా ఉన్నవని చైనా - భారత సరిహద్దులో భారతదేశస్థితికి భంగాన్ని కలిగించేవిగా ఉన్నవని ఈ లేఖలో ప్రధాని స్పష్టము చేశారు. చైనా ఏకపక్షముగా అమలుజరిపే పోరాట విరమణ లేక సైనిక ఉపసంహారణలవల్ల అది చెప్పుకున్నట్టి 1959 నవంబర్ నాటి అధీన ప్రాంత రేఖను సమర్థింపజాలదని చైనా తన క్లెయిముల ద్వారాగాని లేక కాముజరిపిన దురాక్రమణవల్లగాని ఏకపక్షముగా ఈ రేఖని నిర్ణయింప జాలదనిగూడా శ్రీ నెహ్రూ నివరించారు ఈ లేఖలో.

సరిహద్దు వివాద పరిష్కారానికి సంప్రదింపులకై అవసర వాతావరణాన్ని సృష్టించడానికి 1962 సెప్టెంబర్ 8వ తేదీ నాటి యథాస్థితి చైనా అంగీకరించాలని ప్రధాని కోరారు. ఉభయ పక్షాలు వాస్తవముగా శాంతిని కాంక్షిస్తే ఈ యథాస్థితికి అంగీకరించడమువల్ల ఘర్షణలకు ఎట్టి అవకాశము ఉండదని తెలిపారు.

ప్రధాని నెహ్రూ ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, డిసెం 1

నవం 28వ తైవా ప్రధాని వ్రాసిన లేఖకు ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చారు. నాల్గు పేజీలగల ఈ సమాధానం నేటి మధ్యాహ్నం ఢిల్లీలోని చైనా చార్జిడి అఫేర్స్‌కు ఇవ్వబడింది ఈ లేఖలోని అంశాలు వెల్లడి చేయబడలేదు.

ఆక్రమిత భారత భూభాగాన్ని చైనా ఖాళీచేయాలి

చండీఘర్‌లో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్ఘాటన

చండీఘర్, డిసెంబర్ 1

చైనా సైన్యాలు భారత సరిహద్దులలో 1962 సెప్టెంబర్ 8వ తేదీన ఏ ప్రదేశాలలో ఉన్నాయో అచ్చటికి ఉపసంహరింపబడాలని భారత అధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణన్ కోరారు.

పంజాబ్ విశ్వవిద్యాలయ ఆవరణలో క్రొత్తగా నిర్మింపబడిన గాంధీ భవన్ ఆడ్డుసొకుట్టి భవనానికి ప్రారంభోత్సవముచేస్తూ రాష్ట్రపతి చైనా యుద్ధ విరమణ ప్రతిపాదనలకు ప్రస్తావించారు. చైనా - భారత జాతిని యుద్ధములోకి దింపి మరో వైపు శాంతి కబుర్లు చెప్పుతున్నదని ప్రజలు శౌర్యముగా చైనా పన్నాగాన్ని ఎదుర్కొనాలని కోరారు. చైనా తమ అధీన ప్రాంత రేఖ, ఆక్రమణ క్రింద గల ప్రాంతమని అక్రమమైన మక్ మహోన్ రేఖ అని అనేదులు గత రెండు మాసాలలో అది ఆక్రమించుకున్న భారత భూభాగాన్ని ఖాళీచేసి వెళ్లాలని గత సెప్టెంబర్ 8వ తేదీనాటి యథాస్థితిని నెలకొల్పాలని రాష్ట్రపతి కోరారు.

"ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో మన బలహీనతలలోపాలు వెల్లడి అయినవి. వీనిని తొలగించుకొని జాతీయ ఫలితకు గట్టి కృషి చేయాలి. సైన్యాన్ని కాపాడి, విమానదళాల శక్తిని పెంపొందించుకోవాలి. మనము దురాక్రమణ కారులం కాము. మనవైపు న్యాయం ధర్మము ఉన్నది అని" రాధాకృష్ణన్ అన్నారు.

చండీఘర్‌లో తమ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న తరువాత రాష్ట్రపతి ఢిల్లీ వెళ్ళారు.

రాష్ట్రపతి పిలుపు

చండీఘర్, డిసెం 1

దేశముకొరకై కష్టించి పని చేయాలి, త్యాగాలు చేయాలి ఈ ప్రపంచములో పోటీపోటీలకు, బద్ధకస్తులకు తావులేదు, అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

ఇచ్చట లజపతి భవన్‌కు శంకుస్థాపనచేస్తూ చైనా దురాక్రమణను ఎదుర్కొనడములో దేశమంతా ఒక్కటై పనిచేయాలని వ్యక్తిగత ప్రయోజనాలకు ఈ సమయములో తావులేదు అన్నారు.

చౌ ఎన్ లై లేఖ

మాస్కో, డిసెం 1

చైనా ప్రధాని చౌ ఎన్ లై భారత ప్రధాని నెహ్రూకు నవంబరు 28 న వ్రాసిన లేఖను సోవియటు వార్తా సంస్థ టాస్ నేడు విడుదల చేసింది. ఈ లేఖపై టాస్ ఎట్టి వ్యాఖ్యానాన్ని ప్రచురించలేదు.

డిఫెన్సు సర్వీసులలో పనిచేయు సిబ్బంది

భారత ప్రభుత్వ అధీనంలో పుంచుటకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, డిసెం 1

డిఫెన్సు సర్వీసులలో పని చేయుటకై శాతలసిన వైద్యులను నర్సులను పరిపాలనాధికారులను కేంద్ర ప్రభుత్వఆధీనం చేయాలన్న ప్రతిపాదనకు రాష్ట్రప్రభుత్వం అంగీకరించింది.

ఈసందర్భంలో ఎంతమంది వైద్య వృత్తిపరులు నర్సులు తదితర అధికారులు కేంద్ర ప్రభుత్వానికి అవసరమయ్యేది యింతవరకు రాష్ట్రప్రభుత్వానికి వర్తమానం రాలేదని తెలుస్తున్నది.

ఎ.ఎస్.ఎస్.

భారత - పాక్ సమష్టి రక్షణ ఒడంబడిక ప్రశ్నే లేదటు

పాకిస్తాన్ విదేశీయాంగ కార్యదర్శి వైఖరి

రావల్పిండి, డిసెం 1

భారత ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటులో కాశ్మీర్ సమస్యపై చేసిన ప్రకటనవల్ల రెండు దేశాలు జరుపదలచిన చర్చలు అనవసరమేనని పిస్తుందని పాకిస్తాన్ విదేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. దెహ్లవీ అన్నారు.

మూడేండ్ల క్రితం ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రతిపాదించిన సమష్టి రక్షణ ఒడంబడికనుగూర్చి ప్రస్తావించగా భారత - పాకిస్తాన్ దేశాలు సమష్టి రక్షణ ఒడంబడికను కుదుర్చుకొను ప్రశ్నే లేదన్నారు.

నెహ్రూ లోకసభలో చేసిన వ్యాఖ్యలపట్ల మొదటి పర్యాయంగా తన అభిప్రాయం తెలుపుతూ దెహ్లవీ ప్రస్తుత పరిస్థితిలో భారత ప్రభుత్వము కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలని కుతూహలపడుతున్నదని పాక్ కొంతవరకు నమ్మి తమ పట్టుదలను సడలించుకుంటుంది. అయినా భారత ప్రభుత్వ ఉద్దేశాలేమో నిర్ణయించేముందు పరిష్కారార్థం అది చేయు ప్రయత్నాలెట్టివో చూడదలచామని చెప్పాడు

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అవకాశాలేకరణ పాక్ కనిన షరతు. నెహ్రూ అంతకన్నా మంచి ప్రతిపాదనచేస్తే పరిశీలించాల్సియుంటుందని ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. "పరిష్కార ప్రతిపాదన భారతదేశం నుండి వచ్చింది. పాక్ తన వాదనలను విడనాడలేదు. సమావేశంవల్ల యేమైనా ఫలితముంటుందేమో చూడాలి" అని ఆయన అన్నాడు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ సమితిమండి కాశ్మీర్ సమస్యను ఉపసంహరించుకును సమస్యే యిపుడుత్పన్నం కాలేదని, పాక్ సరిహద్దు నుండి భారత సేనల ఉపసంహరిస్తే కాశ్మీర్ సమస్యపై ప్రస్తుతానికి మౌనం వహిస్తారని అమెరికాతో రహస్య ఒడంబడిక చేసుకోలేదని, చైనాతో స్నేహసంబంధాలలో మార్పేమీ యుండదని, పాక్ - చైనా నిర్యుద్ధ ఒడంబడిక విషయమేమీ చెప్పదలచలేదని, భారతదేశానికి బ్రిటన్ అమెరికా లిచ్చిన ఆయుధసహాయం పరిమితమైనదని దెహ్లవీ చెప్పాడు.

విదేశీ వ్యవహారాల మంత్రి సహ్మదలీ అనారోగ్యంగా యున్నందున ప్రధానోద్యోగియైన దెహ్లవీ అయూబ్ - నెహ్రూ - హారిమన్ - సాండీస్ సంప్రదింపులను తుణ్ణంగా గ్రహిస్తున్నాడు.

సిలోన్ ప్రధానితో చైనా ఉపవిదేశాంగమంత్రి సమావేశం

కొలంబో, డిసెం 1

సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకేతో చైనా డిప్యూటి విదేశాంగ మంత్రి హోంవాంగ్‌చిన్ సమావేశమై భారత-చైనా సరిహద్దు వివాదములో తమ వాదనను వినిపించారు.

డిసెంబరు10నుండి ఇచ్చట ఈ సరిహద్దు వివాదముపై ఆరు ఆఫ్రికా, ఆసియా రాజ్యాలు రెండు రోజులు సమావేశమవుతవి.

చైనా సైనిక ఉపసంహరణ సూచనలు

బోందిలానుండి 5వ తేదీవరకు కదలరట

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

నేఫాలో చైనా దురాక్రమణ దారులు ఖాళీచేసే ప్రాంతాలలో సివిల్ పరిపాలన స్వాధీనము చేసుకోగలదని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

చైనా ఖాళీచేసే ప్రాంతాల స్వాధీనము చేసుకోవడమనేది "ఏర్పడే పరిస్థితి" ని బట్టి ఆధారపడి ఉంటుందని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి తెలిపారు. లద్దాక్‌లోని పరిస్థితిని భారత ప్రభుత్వము గమనిస్తున్నది. నేటి వాయువ్యతమువరకు చైనా తన సైనిక ఉపసంహరణను ప్రారంభించినటుల ఎట్టి వర్తమానము అందలేదు.

బోందిలాకు సంబంధించినంతవరకు భారత గస్తీదళాల అంతవరకుపొమ్మని ఆదేశించడము జరుగలేదు. ఈనెల 6వ తేదీన అక్కడ భారత పోలీసులకొందరిని కదలగలమని చైనావారుఅంటున్నందున అప్పటివరకు వారికి బోందిలాలో ఉండాలనే ఉద్దేశము కలదని వెల్లడి అయింది.

చైనా వాళ్ళు గెరిల్లా సైనికుల వదలి వెళ్తారా?

తేజ్‌పూర్, డిసెం 1

ఈశాన్య సరిహద్దు వెంట నేడు చైనీస్ దళాల ఉపసంహరణ జరుగుతుందేమోనని ఆసమాచారముకొరకు తేజ్‌పూర్ ప్రజలు ఎదురుచూచారు.

చైనీయులు ప్రకటించినటుల గత మధ్యరాత్రి నుండి వారి సైన్యాల ఉపసంహరణ ప్రారంభమైనా అది నిజమో కాదో ధ్రువీకరించుకొనడానికి కొంత వ్యవధి పడుతుందని భారత సైనిక వర్గాలు సూచిస్తున్నవి. చైనావారు ఈ పది రోజుల వ్యవధిని తమ సైనిక బలాన్ని పెంచుకోవడానికి ఉపయోగించుకున్నారు. వారు ఉపసంహరణను ప్రారంభించినా నేఫా అడవులలో భారీఎత్తున తమ సరిహద్దు బలాన్ల పోరాటానికై ఉంచివెళ్ల వచ్చును. గెరిల్లాయుద్ధాన్ని జరుపడం కైనా వారికి క్రొత్త కాదు కదా?

చైనా సైనికుల ఉపసంహరణ తెలియరానందున ఈ సరిహద్దు ప్రాంతాలలో అస్థిమితత్వము కొనసాగుతున్నది. భారత సైనిక ప్రధానాధికారి జనరల్ జె.ఎన్.చౌదరి నేటి ఉదయం నేఫాలోని ముందు ప్రాంతాలు తనిఖీ చేశారు.

ఈరోజు పగలు చైనా గ్రేనుల వెనుక ట్రక్కుల సంచలనము కొంత కొనసాగించింది. ఈ పరకటాలు మక్ మహోన్ రేఖ చైనా వుండి ఉపసంహరణ కొన్ని ఆనైపు వెళ్ళడము సూచించినందున వాస్తవంగా చైనా సైనికులు ఉపసంహరింపబడుతున్నదీ లేదీ తెలియదు.

ఉత్తరసరిహద్దుల్లో పోరాటవిరమణ

కేంద్రంలో మరో ఉపమంత్రి నియామకం

న్యూఢిల్లీ, డిసెం 1

ప్రధాని సలహాపై రాష్ట్రపతి ప్రస్తుతము పార్లమెంటరీ సెక్రెటరీగా ఉన్న రతన్ లాల్ కిషోరిలాల్ మాలవీయను కార్మిక ఉద్యోగ సాధన ఉపమంత్రిగా నియమించారని రాష్ట్రపతి భవనము నుండి వెలువడిన ఒక ప్రకటన తెలుపుతున్నది.

భణ అవకాశాలు

ఇప్పుడిప్పుడే లేవని రాజకీయవర్గాల తలంపు

పెకింగ్, డిసెంబర్ 1

భారత సరిహద్దులలోని తన సైన్యాలు పెకింగు ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని అనుసరించి ఉపసంహరింప మొదలు పెట్టినందున వెంటనే తిరిగి పోరాటము ప్రారంభమయ్యే అవకాశాలు కాన్పించడము లేదని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

(చైనా సైన్యాలు ఉపసంహారణను ప్రారంభించాయని ఢిల్లీలో ప్రభుత్వ వర్గాలు ఇంతవరకు ధ్రువీకరించలేదు.)

ఇండియా - పాకిస్తాన్ల ప్రాథమిక చర్చలు

వీలయినంత త్వరలో జరిగే అవకాశం

న్యూఢిల్లీ, డిసెం 1

కాశ్మీర్ తదితర వివాదాంశాలపై ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ప్రాథమిక చర్చలు మంత్రుల స్థాయిలో ప్రారంభించడానికి ఇంకా ఎట్టి తేదీ నిర్ణయము కాలేదు.

నిన్న ఇండియా-పాకిస్తాన్ ప్రభుత్వాలు విడుదల చేసిన సంయుక్త ప్రకటన ననుసరించి ఈ ప్రాథమిక సంప్రదింపులతర్వాతనే నెహ్రూ అయూబ్ సమావేశం జరుగుతుంది.

ఈ ప్రాథమిక సంప్రదింపులు జరుగడానికి ఎంత కాలం పట్టుతుంది? అంతరుగగా విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి సంయుక్త ప్రకటనలో పేర్కొనినట్లే వీలయినంత త్వరలో ఇవి జరుగగల వన్నారు.

నేటి ఉదయం యు. ఎస్. రాయబారి గాల్‌బ్రెత్ విదేశాంగ శాఖ కార్యదర్శి ఎం. కె. దేశాయిని కలుసుకున్నారు.

(8వ కాలం తరువాయి)

ప్రతిపాదనలలో భారత సైన్యాలు యుద్ధ విరమణను భగ్నము చేసినా లేదా తన అధీన ప్రాంతమునుండి 20 కిలో మీటర్లు వెనక్కు ఉపసంహరించుకోనున్నా చైనా వ్యయము రక్షణార్థమై తిరిగి పోరాడగలదని హెచ్చరించింది. చౌ ఎన్ లే నవంబరు 28న వ్రాసిన లేఖలో గూడా ఈ ప్రతిపాదనలనే పునరుద్ఘాటించాడు కాని భారత సైన్యదళాలు 20 కిలోమీటర్లు వెనక్కు వెళ్లకపోతే తాము తీసుకునే చర్యను ప్రస్తావించలేదు.

ప్రధాని నెహ్రూకు చౌ ఎన్ లే నవంబర్ 28న వ్రాసిన లేఖలో భారత ప్రభుత్వము చైనా సైనిక ఉపసంహరణలో సహకరించకపోతే ఇప్పుడు అమలులోగల యుద్ధవిరమణ కారు మారు కాగలదని హెచ్చరించాడు.

పెకింగ్‌లోను భారత రాజధానిలోను పలు ఆఫ్రికా- ఆసియా దేశాల రాజధానులలోను ఇండియా - చైనా సరిహద్దు వివాదాన్ని సంప్రదింపుల ద్వారా పరిష్కరించాలన్న ప్రయత్నాలు ఎక్కువగా సాగుతున్నంతసేపు వెంటనే పోరాటం ప్రారంభం కాబోదేమోనని తలచడము జరుగుతున్నది.

ఇండియా- చైనా సరిహద్దు పొడవునా తమ నిర్దిష్ట పథకము ప్రకారం చైనా దళాలు ఉపసంహరణ ప్రారంభించాయని భారత సైనికుల చర్య జాగ్రత్తగా గమనించవలసి ఉన్నదని తెలిసింది. చైనా తన "వాస్తవ" అధీన రేఖనుండి 12 1/2 మైళ్ళలోపు తన సైన్యాన్ని ఉపసంహరించుకుంటూ నంటున్నది. ఈ అధీన రేఖ అనగా 1959 నవంబర్ లో తన అధీనములోకింద ఉన్న ప్రాంతమని చైనా అభిప్రాయం. చైనా చెప్పుకున్న ఈ అధీన ప్రాంత రేఖ మధ్య మరియు పశ్చిమ విభాగాలలో ఇప్పుడు దాని ఆక్రమణ క్రింద ఉన్న ప్రాంతాలతో సరిపోతుంది. అనగా చైనా లద్దాక్‌లోను మధ్య విభాగములోను తన ఆక్రమణ క్రిందగల ప్రాంతమునుండి 20కిలో మీటర్ల ఉపసంహరించుకుంటుంది. ఈశాన్య సరిహద్దు భాగములో చైనా చెప్పే అధీన ప్రాంత రేఖ మక్‌మహోన్ రేఖతో ఇంచుమించుగా కలుస్తుంది. కొన్ని స్థలాలలో చైనా ఇప్పుడు తన ఆక్రమణ క్రింద ఉన్న భూభాగమునుండి వంద కిలోమీటర్లు(62మైళ్ళు) వెనక్కు వెళ్ళాల్సి వస్తుంది. చైనా నవంబర్ 21వ తేదీనాటి తన యుద్ధ విరమణ

(7వ కాలం చూడుడు)

దేశరక్షణకై యింతవరకన్నా యెన్నో రెట్లధిక ఖర్చు

వచ్చే సంవత్సరాలలో చేయాల్సియుందని కలకత్తాలో ఆర్థికమంత్రి ప్రకటన

కలకత్తా, డిసెం 1

ముందుముందు మనఅదృష్ట మెలాగుంటుందోగాని రక్షణపై మనమింతవరకు పెట్టినఖర్చులకు యెన్నోరెట్లు అధికంగా వచ్చే సంవత్సరాలలో చేయాల్సియుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడిచట ప్రకటించారు.

అసోసియేటెడ్ ఛేంబర్స్ ఆఫ్ కామర్స్ అఫ్ ఇండియా వార్షిక సమావేశములో ప్రసంగిస్తూ మన రక్షణ శక్తినిపెంపొందించుటకు అనవసరాన్నిబట్టి యెంత అదనపు ఖర్చాన్ని వహించాల్సివచ్చినా అన్నిటికన్నా ముఖ్యమైందిగా భావించి అట్టి ఖర్చాన్ని మోయాల్సిందేనని మొరార్జీ చెప్పారు.

దేశరక్షణకు అదనపు శక్తినియెంత అవసరమని ఆలోచిస్తూ కూర్చోనక యెట్లు నిర్మించాలనే విషయాన్ని పరిశీలించాలని, రక్షణ చర్యలను బలపరచుటలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడకుండా చూడాలని మంత్రి కోరారు

"మూడవప్రణాళికలో వ్యవసాయం, రవాణా, విద్యుచ్ఛక్తి, లోహపు పరిశ్రమలకు ప్రాధాన్యత నిచ్చాం ఇవి రక్షణ కేగాక, దేశాభివృద్ధికికీ తోడ్పడతాయి. రక్షణ చర్యల నిమిత్తం వీటి ఉత్పత్తులను తగ్గిస్తే మన రక్షణ శక్తిని తగ్గించినట్లే కాగలదు" అని శ్రీ మొరార్జీ తెలిపారు.

మనము అధికంగా ఉత్పత్తిని సాధిస్తూ యేవస్తువుల కొరత ప్రమాదముందో అట్టి వస్తువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, ఉదాహరణకు అనవసర ప్రయాణాలను తగ్గిస్తే రవాణాపై భారం తగ్గుతుందని, యిదేరీతి మిగతా విషయాల్లో పాటించాలని మంత్రి కోరారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో వస్తువులు విధించాల్సిన అవసరం ఏర్పడితే విధించుట తప్పదని ఆర్థిక మంత్రి చెప్పారు.

విదేశీమారక ద్రవ్య నిలువలను ప్రస్తావించి గత వేసవి తర్వాత గొప్ప మార్పేమీ లేదన్నారు. స్టర్లింగ్ నిలువ కొద్దిగేయున్నా గత మూడు మాసాలనుండి మార్పులేకుండెనని గమనింపదగ్గ విషయమన్నారు.

హైద్రాబాద్ బార్ కౌన్సిల్ అసోసియేషన్

హైద్రాబాదు, డిసెం 1

హైద్రాబాదు బార్ కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి ఎన్నికయినారు. ఉపాధ్యక్షులుగా శ్యాం అయ్యంగార్ ఆర్. వి. మోతీ కార్యదర్శిగా హామీద్ పాషా సహాయ కార్యదర్శులుగా సి. ఎస్. ప్రకాశరావు, అహమ్మదుల్ హుసేన్ కోశాధికారిగా మహమ్మద్ బిన్ యాఫీ ఎన్నికయినారు.

ఉత్తరప్రదేశ్‌లో మద్యనిషేధం సడలింపు

లక్నో, డిసెం 1

నేటినుండి పూర్తి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములో సవరింపబడిన మద్యనిషేధపథకం అమలులోనికి వచ్చింది. దీనిని అనుసరించి రాష్ట్రప్రభుత్వానికు అదనముగా రెండున్నర కోట్ల రూపాయల ఆదాయము రాగలదు.

ఈక్రొత్త పథకం ప్రకారము మద్యనిషేధము అమలులోలేని 42 జిల్లాల్లో పాక్షికముగా మద్యనిషేధము అమలులోనికి వస్తుంది. ఇదేవిధముగా పూర్తి మద్యనిషేధము గల పదకొండు జిల్లాలలో గూడా పాక్షిక మద్యనిషేధమే అమలులోనికి వస్తుంది.

అనంతపూర్ జిల్లాలో గవర్నర్ పర్యటన

అనంతపూర్, డిసెం 1

అనంతపురం జిల్లాలో ఈ నెల 23 నుండి రాష్ట్ర గవర్నర్ అకబర్ ఎస్. ఎం. శ్రీ పగేర్ మూడు రోజులు పర్యటిస్తారు. గవర్నర్ హిందూపూర్, పెనుకొండ. ధర్మవరం దర్శిస్తారు.

'జాతీయ రక్షణనిధి'

మన దేశంపై చైనా దురాక్రమణ జరిపిన ఫలితంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా సహాయార్థం జాతీయ రక్షణనిధికి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

ప్రజలనుంచి ధన రూపంలోనూ, బంగారం రూపంలోనూ, బంగారు నగల రూపంలోనూ విరాళాలను చాలా కృతజ్ఞతతో స్వీకరిస్తుంది. విరాళాలు చేరినట్లు గా- వ్యక్తిగతంగా తెలియజేయబడుతుంది.

జకార్తాలో శ్రీమతి లక్ష్మీమీనన్ సంప్రదింపులు

సింగపూర్, డిసెం 1

భారత విదేశీవ్యవహారాలమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ జోగ్జాకార్తాలో ప్రసిడెంట్ సుకర్నోతోను ఇండోనేషియా పర్యటనలోగల ప్రిన్స్ సిహనోక్‌తోను సంప్రదింపులు జరిపి ఇండియా-చైనా సరిహద్దు వివాదములో భారతప్రభుత్వ విధానాన్ని వివరించారు. ఈసమావేశంలో ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో పాల్గొన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారమైనా చైనాస్నేహాన్ని కోల్పోరట

పాక్ పత్రిక ఈవినింగ్ స్టార్ సంపాదకీయం

కరాచి, డిసెం 1

కాశ్మీర్ సమస్య నేడో ఒకవిధంగా పరిష్కరించుటవల్ల పాకిస్తాన్ ప్రజలు భారత- చైనా వివాదంలో భారత దేశాన్ని బలపరుస్తారనుకొనలాదని, అలా అనుకొనుటకు వీలు లేదని స్పష్టంగా తెలుసుకొనాలని, "ఈవినింగ్ స్టార్" అను పత్రిక మొదటి పేజీలో ఒకసంపాదకీయాన్ని నిన్న వ్రాసింది.

భారత-చైనా సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనుటకు వీలులేకపోలేదు. అ మెరికా, బ్రిటన్, భారతదేశం పన్నుతున్న తంత్రాలవల్ల తమ గొప్ప పొరుగు దేశమైనా చైనాతో స్నేహ సంబంధాలు భగ్నపడకుండా పాక్ ప్రజలు అన్నివిధాల జాగ్రత్త పడవలసిన అవసరం ఉన్నదని ఆ పత్రిక వ్రాసింది.

చైనా పేర్కొనే "అధీనప్రాంత రేఖ"ని అంగీకరింప జాలం

చౌ ఎన్ లేకు ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

1962 సెప్టెంబర్ 8వ తేదీ నాటి యథాస్థితికి అంగీకరించాలని డిమాండు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఇండియా - చైనా సరిహద్దులో "పశ్చిమ, మధ్యమ, తూర్పు విభాగములందు 1959 నవంబరు 7వ తేదీన తన అధీనములోకింద ఉన్న ప్రాంతపు రేఖ" అని చైనా చేస్తున్న వర్ణన; ప్రాథమిక పోరాట విరమణ సంప్రదింపుల ముసుగుతో వేస్తున్న ఎత్తులు 1962 అక్టోబరు 20వ తేదీనుండి భారత సైన్యాలపై పెద్ద పెట్టున దాడి చేసి ఆక్రమించుకున్న భూభాగాన్ని తన స్వంతము చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నమేనని ప్రధాని నెహ్రూ చైనా ప్రధాని ఇటీవలి లేఖకు ఇచ్చిన సమాధానములో తెలిపారు.

భారత ప్రభుత్వము ఈ ఎత్తులకు ప్రయత్నాలకు లొంగబోదన స్పష్టం చేశారు ప్రధాని నెహ్రూ.

అక్టోబర్ 24నాటి మూడు అంశాల ప్రతిపాదన నవంబరు 21 నాడు చేసిన పోరాట విరమణ ప్రతిపాదనలు 1959 నవంబరు 7వ తేదీనాడు కాని లేక 1962 సెప్టెంబర్ 8వ తేదీకి ముందుగాని తన ఆక్రమణ క్రిందలేని భూభాగాల కాలేయడానికి వేసిన పన్నాగమే అని నెహ్రూ తెలిపారు.

చైనా మూడు అంశాల ప్రతిపాదనలు చౌ ఎన్ లే పలుమారులు వ్రాసిన లేఖలలో తెలిపిన సూత్రాలనే ఉల్లంఘించేవిగా ఉన్నవని చైనా - భారత సరిహద్దులో భారతదేశస్థితికి భంగాన్ని కలిగించేవిగా ఉన్నవని ఈ లేఖలో ప్రధాని స్పష్టము చేశారు. చైనా ఏకపక్షముగా అమలుజరిపే పోరాట విరమణ లేక సైనిక ఉపసంహారణలవల్ల అది చెప్పుకున్నట్టి 1959 నవంబర్ నాటి అధీన ప్రాంత రేఖను సమర్థింపజాలదని చైనా తన క్లెయిముల ద్వారాగాని లేక కాముజరిపిన దురాక్రమణవల్లగాని ఏకపక్షముగా ఈ రేఖని నిర్ణయింప జాలదనిగూడా శ్రీ నెహ్రూ నివరించారు ఈ లేఖలో.

సరిహద్దు వివాద పరిష్కారానికి సంప్రదింపులకై అవసర వాతావరణాన్ని సృష్టించడానికి 1962 సెప్టెంబర్ 8వ తేదీ నాటి యథాస్థితి చైనా అంగీకరించాలని ప్రధాని కోరారు. ఉభయ పక్షాలు వాస్తవముగా శాంతిని కాంక్షిస్తే ఈ యథాస్థితికి అంగీకరించడమువల్ల ఘర్షణలకు ఎట్టి అవకాశము ఉండదని తెలిపారు.

ప్రధాని నెహ్రూ ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, డిసెం 1

నవం 28వ తైవా ప్రధాని వ్రాసిన లేఖకు ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చారు. నాల్గు పేజీలగల ఈ సమాధానం నేటి మధ్యాహ్నం ఢిల్లీలోని చైనా చార్జిడి అఫేర్స్‌కు ఇవ్వబడింది ఈ లేఖలోని అంశాలు వెల్లడి చేయబడలేదు.

భారత కమ్యూనిస్టుల అరెస్టులు

సోవియటు వార్తాపత్రికల ధోరణి

మాస్కో, డిసెం 1

భారత కమ్యూనిస్టు నాయకుల అరెస్టులు జరిపిస్తూ పరదేశాల కమ్యూనిస్టులు చేసిన ప్రకటనల సోవియటు కమ్యూనిస్టుల బలపరుస్తున్నారని ప్రావదా పత్రిక వ్రాసింది.

భారతకమ్యూనిస్టుల అరెస్టు చేయడాన్ని ఖండించవలసిందిగా పలువురు సోవియట్ కమ్యూనిస్టులు తమపత్రికను కోరారట.

సోవియటు వార్తాపత్రికలు భారత కమ్యూనిస్టుల అరెస్టుచేయడాన్ని ఖండిస్తూన్నా అరెస్టు చేయబడినవారు చైనా అనుకూల కమ్యూనిస్టులని భారతకమ్యూనిస్టు నాయకత్వములో అధికసంఖ్యాకులు పరిహద్దువివాదంలో భారత ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారన్న సత్యాన్ని సోవియటు పాఠకులకు తెలుపలేదు.

కొలంబో సమావేశం జరుగుతుందా?

నాసర్, నీవిన్, నుక్రుమాలు హాజరు కాజాలని స్థితి

న్యూఢిల్లీ, డిసెం 1

కొలంబోలో డిసెంబర్ 1 న ఏర్పాటు చేయబడిన ఆరు ఆఫ్రేషియా రాజ్యాల సమావేశానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ హాజరు కావడంలేదని కైరోనుండి తెలిసింది. నాసర్ తరపున ప్రతినిధివర్గమైనా పంపబడకపోవచ్చునట.

కొలంబో సమావేశం తగుఏర్పాట్లు లేకుండా త్వరపడి ఏర్పాటు చేయబడినట్లు నాసర్ అభిప్రాయపడుతున్నాడట.

ఘానా దేశ పరిస్థితి దృష్ట్యా ఘానా అధ్యక్షుడు డా॥ క్వమే న్క్రుమూకూడా కొలంబోకు ప్రస్తుతం వెళ్ళే పరిస్థితి లేదని తెలుస్తున్నది. అయితే ఆయన తరపున ప్రతినిధివర్గం పంపబడేదీ లేనిదీ తెలియదు.

బర్మా విప్లవ ప్రభుత్వాధిపతి జనరల్ నీవిన్ కొలంబోకు బయలు దేరుతున్నట్లు ఒక రంగూన్ దినపత్రిక ప్రకటించింది. గాని ఆ వార్త సత్యదూరమని జనరల్ నీవిన్ నేడు కొలంబోకు ప్రయాణం కావడంలేదని అధికార ప్రకటన వెలువడింది.

భూటాన్ సుహృద్భావ ప్రతినిధివర్గం హైదరాబాదు రాక

హైదరాబాద్, డిసెం 1

25 మంది సభ్యులుగల భూటాన్ ప్రతినిధివర్గం ఒకటి భారతదేశంలో పర్యటనకు వస్తున్నది. ఈ ప్రతినిధి వర్గం మన దేశంలో ఒక నెల రోజుల పాటు పర్యటిస్తుంది. ఆపర్యటనలో వారు పౌర్ణమీక్షేత్రాలను, వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను, చారిత్రక, పాంస్కృతికస్థలాలను సందర్శిస్తారు. ఆ ప్రతినిధివర్గం డిసెంబరు 17 వ తేదీన హైదరాబాదుకు వచ్చి 19 వ తేదీన మద్రాసుకు బైలుదేరి వెళుతుంది.

అగ్ని ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

హైదరాబాద్, డిసెం 1

తూర్పుగోదావరిజిల్లా వెంకటనగరము గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు అయిదు సంవత్సరాల వయస్సుగలఇద్దరుపిల్లలు మరణించారు. ఒక స్త్రీకి మంటలవల్ల బొబ్బలెక్కి తీవ్రమయిన గాయాలు అయినవి. ఈ ప్రమాదంలో మొత్తము 27 గుడిసెలు తగులబడినవి. రు. 6 వేల విలువగల ఆస్తి నష్టమయినది.

నిలుకడలేని మనస్సు

వెర్రితనము

★ దుస్తులలోను, ఆభ్యాసములలోను విపరీతత్వము.
★ శూన్యవీక్షణములు.
★ విచారము & మనోవ్యాకులత.
★ మతి మరుపు.
★ అస్పష్టమైన వివేకము.
★ భ్రాంతి, మతిమరుపులు.

వెర్రితనము యొక్క లక్షణములు, వీటి నన్నిటిని అంకురావస్థలోనే అణచండి.

సంప్రదించండి:

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

శుభకృత్ సం॥ మార్గశిర శు॥ పంచమి
వ 1-31 ప్రభణ రా 1-58
ఉదేవ 7-38 వరకు తె వ 5-43 నుంచి
(శాలివాహన శకము: 11-9-1884)
2-12-1962 ఆదివారము

శుభకృత్ సం॥ మార్గశిర శు॥ షష్ఠి
వ 12-27 ధనిష్ఠ రా 1-24
ఉ తే వ 7-22 వరకు
(శాలివాహన శకము: 12-9-1884)
3-12-1962 సోమవారము

"వెడలు మని తెరువు సూపిన వెడలెను భృగు నందనుండు వెండియుం గోపంబడరంగ నాతనిం గనుం గొని యెదు రుద్రునిం జూచి దేవి యిట్లనియె నృపా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

2 డిసెంబర్ 1962

ఆదివారము

భారత - పాకిస్తాన్ వివాద పరిష్కారము

—[0]—

మూడు రోజుల క్రిందట భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు మిస్టర్ ఆయూబ్‌ఖాన్ రెండు దేశాల మధ్య అపరిష్కృతముగా మిగిలియున్న విభేదాలను గురించి చర్చలు జరుపవలసిన అవసరాన్ని పునరుద్ఘాటించుచు చేసిన సంయుక్త ప్రకటన హర్షణీయమైనది. మన రెండుదేశాలలోని వారేగాక భారత-పాకిస్తాన్ దేశాలకు స్నేహితులైనవారును యీ ప్రకటనను అభినందించగలరని చెప్పవచ్చును. ఈ ప్రకటన వెలువడుటకు మిక్కిలిగాకృషిజరిపిన ఇంగ్లండు కామన్వెల్తు వ్యవహారాల శాఖ మంత్రి మిస్టర్ డంకన్ సాండిస్‌ను ప్రత్యేకముగా అభినందించకతప్పదు. ఢిల్లీ, రావల్పిండి నగరాలనుండి ఒకేసారి వెలువడిన యీ సంయుక్త ప్రకటనలో రెండు దేశాలమధ్య చర్చలు యెప్పుడు, యెక్కడ ప్రారంభము కాగలవో స్పష్టముగా పేర్కొనబడలేదు. రెండుదేశాల అధినేతల అనగా ప్రధాని శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు మిస్టర్ ఆయూబ్‌ఖాన్‌ల సమావేశానికి ముందు మంత్రుల స్థాయిలో సంభాషణలు జరుగగలవని సంయుక్త ప్రకటనవలన తెలియుచున్నది. వివరాల సంగతి యేవిధముగా నున్నప్పటికి పాకిస్తాను చర్చలకు సిద్ధమగుట సంతోషకరమైన సంగతి. ఈ సంయుక్త ప్రకటన వెలువడిన తరువాత ఒకచోటమాట్లాడుచు పాకిస్తాన్ అధ్యక్షుడు మిస్టర్ ఆయూబ్‌ఖాన్ యీ సంఘటన చరిత్రాత్మకమైనదని వ్యాఖ్యానించినాడు. ఈ వ్యాఖ్యానాన్ని యథాతథంగా గమనించినచో పాకిస్తాన్ మన రెండు దేశాల మధ్య చర్చలకు తగిన విలువనిచ్చుచున్నదని చెప్పవచ్చును.

మన ప్రధానమంత్రి శ్రీజవహర్‌లాల్ నెహ్రూ భారత దేశము - పాకిస్తాన్‌ల మధ్య సుఖాముఖ చర్చలు జరుగవలసిన అవసరాన్ని పదేపదే నొక్కిచెప్పుచున్నారు. రెండు సంవత్సరాల క్రిందట పాకిస్తాన్‌కు వెళ్ళి మన ప్రధానమంత్రి సింధునదీజలాల ఒప్పందము మీద సంతకము పెట్టినప్పుడు మిస్టర్ ఆయూబ్ ఖాన్‌ను చర్చల నిమిత్తము ఢిల్లీకి ఆహ్వానించి యున్నారు. కాని మిస్టర్ ఆయూబ్‌ఖాన్ శ్రీ జవహర్‌లాల్ ఆహ్వానాన్ని నేటికిని అంగీకరించలేదు. ఏది యేమయినప్పటికిని యిప్పుడు రెండు దేశాల మధ్య పరస్పర సంప్రదింపులకు ఒక మార్గము యేర్పడినది. అమెరికా, బ్రిటన్ దేశాలు భారత-పాకిస్తాన్ సంబంధాలను చక్కబరచుటకు యీనాడు యెక్కువ ఆసక్తిని కనబరచుచున్నవి; ఇందుకు ప్రధానమైన కారణము కమ్యూనిస్టు చైనా మనదేశపు ఉత్తర సరిహద్దులలో జరుగుచున్న దురాక్రమణ యేనని చెప్పవచ్చును. మన దేశము కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదులను దృఢముగా యెదుర్కొనుటకు యేకోన్ముఖమైన కృషి అవసరము; ఇదే సమయాన పాకిస్తాన్ మనను చిక్కులపాలు చేయడానికి ప్రయత్నించినచో కమ్యూనిస్టు చైనాను యెదుర్కొనుటకు మనము జరుపుచున్న యేకోన్ముఖమైన కృషికి విఘాతము కలుగవచ్చును. కమ్యూనిస్టు చైనాసామ్రాజ్యవాదము, యుద్ధోన్మాదము మన దేశానికే కాదు ప్రపంచములోనిస్వతంత్ర, ప్రజాస్వామిక దేశాలన్నిటికి ప్రత్యేకించి ఆసియాలోని ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమైనది. ఈ విషయాన్ని అమెరికా, బ్రిటన్ దేశాలు చక్కగా గుర్తించినవి. అందుచేతనే భారత - పాకిస్తాన్ దేశాలమధ్య పేరుకొనియున్న తగవులను సత్వరముగా పరిష్కరించడానికి అమెరికా, బ్రిటన్ దేశాలు కుతూహలపడుచున్నవి.

అయితే యీ సందర్భములో మరొక ముఖ్యమైన విషయాన్ని మరచి పోవడానికి వీలులేదు; పాకిస్తాన్ వీరావేశాన్ని శాంతపరచడానికి ప్రస్తుత కాశ్మీర్ వ్యవస్థను భంగపరచుట యెంత మాత్రమును జరుగనిపని; కాశ్మీర్ విభజనగూడ సాధ్యముగానిపని. ఈ విషయాలను భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ సంయుక్తప్రకటన వెలువడిన తరువాత కలిగిన సందేహాలను స్పష్టపరచుచు పార్లమెంటులో ప్రకటించినారు. బ్రిటన్ మంత్రి మిస్టర్ సాండిస్ యీ విషయములో మనదేశపు విధానాన్ని సానుభూతితో గుర్తించినారని గూడ ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటులో తెలిపినారు. పాకిస్తాన్ గొంతెమ్మ కోర్కెలు కోరకుండా వాస్తవికమైన దృక్పథముతో చర్చలకు సిద్ధమయినచో భారతదేశముగూడ కొద్దిపాటి సర్దుబాట్లకు సుముఖముగా నుండుటకు ప్రయత్నించగలదు.

—

త్వరలో శ్రీ డాంగే మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెం 1

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎ. డాంగే త్వరలో మాస్కో వెళ్ళుచున్నారని తెలిసింది. కొన్ని తూర్పు యూరోపు దేశాలను గూడ ఆయన పందర్శిస్తారట. ఈ పర్యటనలో చైనా దురాక్రమణపట్ల తమ పార్టీ విధానాన్ని కమ్యూనిస్టు దేశాలకు వివరిస్తారని తెలిసింది. నవంబర్ 24వ తేదీనసే మాస్కోకుబయలు దేరాల్సియున్న శ్రీ డాంగే దేశంలో కమ్యూనిస్టుల అరెస్టులఅధికంగా జరిగినందున ప్రయాణం వాయిదా వేసుకున్నారు.

తెలుగుప్రజల ఔదార్యం

త్యాగదీక్ష

రక్షణ నిధికి వివిధ విరాళాలు సమర్పణ

హైదరాబాద్, డిసెంబర్ 1

నవంబరు 28 వ తేదీన ముఖ్య మంత్రికి గ్రీన్‌ల్యాండ్స్‌లో దిగువ విరాళాలు అందాయి.

శ్రీ రామకృష్ణప్రసాద్, హైదరాబాదు, ఒక బంగారు ఉంగరం, ఆంధ్ర రాష్ట్ర సహకార బ్యాంకు, విజయవాడ, రు. 1,01,116, శ్రీ పి. రాంరెడ్డి, న్యూఢిల్లీ రు. 1000, శ్రీ ధర్మతేజ, న్యూఢిల్లీ రు. 10,000, యస్. యస్. సి. అధికార్లు, కెడెట్సు, విశేష వర్ధని కళాశాల, హైదరాబాదు రు. 1,287-88, శ్రీ యం.వి. ఆచార్య కోలేపల్లి, రు. 5, ఉప్పుటూరుపంచాయతీ సమితి ఎలిమెంటరీ ముస్లిం పాఠశాల రు. 3.02, ఏ. వి. ఐ. యల్.టి. డి. పనివారలు, పరచూరు రు. 116, శ్రీమతి గాదె రమాబాయి, తిరుమలగిరి, రు. 15. శ్రీ యెలంటి శేషయ్య తూముకుంట, రు. 26, పైలవరంజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు రు. 850, శ్రీ కె. వెంకయ్య, గన్నవరం, రు. 5. జాతీయ రక్షణ కమిటీ, జోకవరం రు. 20, రాజాంపేట జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ పాఠశాల, రు 4.65, శ్రీ నిడ్డి రెడ్డి వెంకటరత్నం, కాజా, రు. 1-01. శ్రీ యం. నాగయ్య, సోరరులు నికింద్రాబాదు రు. 101 శ్రీ కె. వి. వీరమల్లయ్య, నికింద్రాబాదు రు. 101, టం ఏజన్సీస్, నికింద్రాబాదు, రు. 101; శ్రీ కె. రాజయ్య నికింద్రాబాదు రు. 101, కూర విశ్వనాథం శెట్టి, నికింద్రాబాదు, రు. 101. కొండా వెంకయ్య అండ్ బ్రదర్స్ నికింద్రాబాదు రు. 101, శ్రీ పి వి. రత్నం, నికింద్రాబాద్ రు. 51, శ్రీ ఉప్పల బాలరాజయ్య నికింద్రాబాదు రు. 51, మెసర్స్ బి. మోహన్ గ్లాస్ వేర్, నికింద్రాబాదు రూ. 51, శ్రీ డి. వల్లభదాస్, నికింద్రాబాదు, రూ. 25, శ్రీ రంగల్ చిలకయ్య. నికింద్రాబాదు రు. 25, జనరల్ మర్చెంట్ సంఘం సభ్యులు. నికింద్రాబాదు రు. 490.26, మెసర్స్ సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్. నికింద్రాబాదు రూ. 10,000, మెసర్స్ విజయా పిక్చర్స్, విజయవాడ, రూ. 25,113, శ్రీ ఎం.ఆర్. అప్పారావు, ఎక్సైజ్, మద్యపాన నిషేధ శాఖల మంత్రి హైదరాబాదు రూ. 1116, శ్రీ రాజాజీ, హైదరాబాదు, బంగారు ఉంగరం, సహకార పరపతి సంఘము సభ్యులు. ప్రభుత్వ ముద్రణశాఖ, హైదరాబాదు రూ. 500.

నవంబర్ 26వ తేదీన గచ్చిబౌలిలో జరిగిన బహిరంగసభలో ప్రజలు అరుబంగారు ఉంగరాలను, అరతులము వెండిని, రూ. 286-19ల రొక్కాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా సమర్పించారు.

హైదరాబాదులో నవంబర్ 28వ తేదీన ప్రభుత్వ ముద్రణాలయోద్యోగుల పరస్పర సహాయనిధి సర్వసభ్య సమావేశం ప్రారంభోత్సవం సందర్భములో యీక్రిందివిరాళాలుప్రకటించబడ్డాయి.

శ్రీ షేక్ అల్సీద్-ఆత్యయిక పరిస్థితి తొలగేవరకూ ప్రతినెలా ఒకరోజు వేతనము, శ్రీ జి.ఎస్. గణేశన్ 11 నెలలపాటు ప్రతినెలా ఒకరోజు వేతనము, శ్రీ రాగోజీ ఒక బంగారపు ఉంగరం, ప్రభుత్వ ముద్రణాలయ సహకార సంఘము రూ. 500, శ్రీ పి. హెచ్.వి. నాగయ్య ఒక సంవత్సరం ఇంక్రిమెంటు. శ్రీ కె. గోపాలస్వామి నవంబర్ నుంచి ఆత్యయిక పరిస్థితి తొలగేవరకు ఇంక్రిమెంటు, శ్రీ ఎం. రామారావు, ప్రతి రోజూ ఒకగంట అదనపు పని, ఆత్యయిక పరిస్థితి తొలగేవరకు ఒకరోజు వేతనము, శ్రీ పోచనాథం ప్రతి నెలా మూడురూపాయలు.

నగర కిరాణావర్తకుల విరాళం

ప్రస్తుత ఆత్యవసర పరిస్థితి ఆధారంగా నగరవర్తకులు అక్రమలాభాలకు ఒడికట్టరనీ, వస్తువుల ధరలను పెంచడం జరగదనీ హైదరాబాదు కిరాణవర్తకుల సంఘం ప్రతినిధులు నవంబరు 28వ తేదీన ఆర్థిక,సహకార శాఖల మంత్రిని కలుసుకుని హామీ ఇచ్చారు. సంఘసభ్యులమంది రు. 14,670 లను జాతీయ రక్షణనిధికి విరాళాలుగా వేసరించామని వారు మంత్రికి తెలిపారు. ఇందులోనుంచి రూ. 500ల విలువచేసే జీడిపప్పును సరిహద్దులో ఉన్న రక్షణ సైనికులకు యీసంఘం పంపుతున్నది. మిగతా రూ. 14,000ల మొత్తంజాతీయరక్షణ నిధికివ్రాయ్పించగా మంత్రికి సమర్పించారు

వైమానికదళ సభ్యుల ఇల్లాంద్ర వితరణ

సరిహద్దు పోరాటాలలో పాల్గొంటున్న వైమానికదళాలకు సౌకర్యాలు కల్పించే నిమిత్తం హైదరాబాదులోని వైమానికదళ సభ్యుల భార్యల సంఘానికి యీ క్రిందివారినుంచి అదనముగా విరాళాలు అందాయి.

శ్రీ ఎస్. ఎస్. సాధి రూ. 1,500, శ్రీ వి. జి. రెడ్డి రూ. 50, శ్రీ భవానియా-50. శ్రీమతి పాబూర్ రూ-10. శ్రీమతి పార్వతి రూ- 5. విజయవాడలోని విజయా పిక్చర్స్ తరపున రక్షణనిధికి విరాళముగా రూ-25116ల చెక్కు రాష్ట్రముఖ్యమంత్రికి గతనెల 27న పంపబడినది. ఆంధ్రాఫిలించేంబర్ ఆఫ్ కామర్స్‌చే యీక్రింది సినీ థియేటర్ల సంస్థలనుంచి రక్షణనిధికి సేకరించిన విరాళాల మొత్తంరూ.2,129-18 నయాపైసలకు సంబంధించిన చెక్కు రాష్ట్రముఖ్యమంత్రికి అందచేయబడినది. విరాళాలిచ్చిన థియేటర్ల పేర్లు యీదిగువ యివ్వబడినది.

శ్రీ విజయ టాకీస్ (విజయవాడ) రూ, 119-83 న. పై. లు, విజయవాడలోని రాంభాయ్‌పటేల్ మరియు శేష్‌మహల్ రూ. 500, స్వరాజ్ టాకీస్ కంట్రాక్టర్సు [తెనాలి] రూ. 2 వందలు. వీనస్ పిక్చర్సు పాలెస్ (తెనాలి) రూ 2 వందలు. పరమేశ్వరీ ఫిలింస్ [విజయవాడ] రూ. 501 లు, సిటిలైట్ పర్సన్స్ (విజయవాడ) రూ. 116 లు నెల్లూటాకీస్ (విశాఖపట్నం) రూ. 486-86 న. పై. లు.

ఆంధ్ర ప్రాంతపు మున్సిపల్ చైర్మన్‌ల మండలి విరాళం

ఆంధ్ర ప్రాంతపు మున్సిపల్ చైర్మన్ల మండలి కార్యదర్శి శ్రీ కె. నరసింహారావు రక్షణ నిధికి విరాళంగా రూ. 1001 లు చెక్కును రాష్ట్రముఖ్యమంత్రికి సమర్పించారు. హైదరాబాదు మోటారు యజమానులు ఐస్ సర్వీస్ యూనియన్ తరపున రక్షణ నిధికివిరాళంగా రూ. 1011 లు రాష్ట్ర కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తికి అందచేయబడినవి.

హైదరాబాదు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షునిచే నిధి సేకరణ

కాందూరుతాలూకాకు చెందిన మిడి, బొప్పురం గ్రామాలలోని ప్రజలు రక్షణ నిధికి తమ విరాళముగా రూ. 101-1లు రూ. 15లు హైదరాబాదు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎం. మానిక్ రావుకుఅందచేశారు. మేడ్చెల్ సమితి అధ్యక్షులు శ్రీ వెంకట్రామరెడ్డి రక్షణ నిధికి విరాళాలిచ్చి దేశ రక్షణకృషికి తోడ్పడవలసిందని చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని బౌరంపేట, గాజుల రామారం, మల్లంపేట, బచుపల్లిగ్రామాల ప్రజలు రక్షణ నిధికి రూ. 18 వందలు విరాళంగాఇచ్చారు. శ్రీ బాల్ రెడ్డి రూ. 116 లు, మల్లంపేట గ్రామస్థులు రూ. 404 లు రక్షణ నిధికి జమ కట్టారు. మేడ్చెల్ బ్లాక్‌లో యింతవరకు రక్షణ నిధికి రూ. 16,800 లు విరాళంవసూలైనది.

నర్సాపూర్ సమితి అధ్యక్షులు శ్రీ రాజేశ్వరరావు బంగ్వీ ఒకనెల గౌరవభృతి మొత్తమును రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

వరంగల్‌లో

గత మంగళవారంనాడు ములుగు గ్రామంలో వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రక్షణ నిధికి విరాళంగా రూ. 9,767-25 న. పై. లు, నగదు 88 తులాల బంగారం, 6 కుంచాల ధాన్యం, బంగారు నగలు 2 చేతి గడియారాలు వసూలయ్యాయి. రూ 8 వేల వరకు విరాళాలు ప్రకటించబడ్డాయి.

మహబూబ్‌నగర్ ఆర్.టి.సి. డిపోలో పనిచేయు సిబ్బంది ఒకరోజుజీతము రూ-608లు మొత్తం రక్షణనిధికి విరాళముగా యిచ్చారు.

ఆదిలాబాదులో

ఆదిలాబాదు జిల్లాలో ఇంతవరకు రక్షణనిధికి విరాళంగా రు. 48,188 89 నయాపైసలు మొత్తం వసూలయినదని ఆదిలాబాద్ కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో 30 గ్రామముల బంగారం రక్షణనిధికి సమర్పించబడ్డట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

పోచంపాడు నిర్మాణం పరిమితంగా జరుగుతుంది

కేంద్రం రాష్ట్రాన్ని కోరిందని మహారాష్ట్ర శాసనసభలో వెల్లడి

బొంబాయి, డిసెం 1

పోచంపాడు ప్రాజెక్టుకు 41టి.ఎం.ఘనపుటడుగుల నీటివరకే వినియోగించుకోవాలని, ముందుముందు భారీ ప్రాజెక్టుగా రూపొందించుటకుద్దేశంతో యేపనులను ప్రాజెక్టుపనులందు చేర్చరాదని కేంద్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరిందని శ్రీ డబ్ల్యు.ఏ. నాయక్ (కాంగ్రెసు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి మహారాష్ట్ర శాసనసభలో తెలిపారు.

కేంద్రంకోరినట్లు రాష్ట్రప్రభుత్వం నడుచుకుంటే మహారాష్ట్ర ప్రయోజనాలకు యిబ్బందికి యేర్పడగలదని ఆయన చెప్పాడు.

చైనీయులచే పట్టుపడ్డ సైనికుల్లో 53 గురు

డిసెంబర్ 5 న విడుదల చేయబడనున్నట్లు వార్త

పారిస్, డిసెం 1

గాయపడినట్టియు, అనారోగ్యంగా నున్నట్లియు భారతీయ సైనికులను, గాయపడినట్టి ముగ్గురు రోడ్డు నిర్మించు కార్మికులను డిసెంబర్ 5 వ తేదీన విడుదల చేయనున్నట్లు చైనా రెడ్‌క్రాస్ సంస్థ నిన్న భారతీయ రెడ్‌క్రాస్ సంస్థకు తెలిపిందని నవ చైనా వార్తా సంస్థ వజాన ఒక వార్త పారిస్‌లో ప్రసారమైంది.

చైనా విడుదల చేయనున్న వీరిని తీసుకవెళ్ళేందుకు లోండిలాకు ప్రతినిధులనంపాల్సిందిగా భారతీయ సంస్థ కోరబడిందట. ముందు ముందు విడుదల చేయబడు సైనికుల విషయం యెప్పటికప్పుడు రెడ్‌క్రాస్ సంస్థకు తెలియచేయబడుతుందట.

భారతీయ సైనికులకు సింకియాంగ్ ప్రాంత వాతావరణం సరిపడనందున దూరమందలి వైద్యశాలలకు మార్చరనిగూడ వార్తలో పేర్కొనబడింది.

తమ చేపట్టుబడిన భారతీయ సైనికులకు వీలైనంత త్వరలో ప్రథమ చికిత్స చేయుటగాక చైనా సరిహద్దు రక్షణ సైనికులు పరిధిలోని వైద్య సౌకర్యాలు కలిగిస్తున్నారని, గాయపడినవారు క్రమంగా కోలుకుంటున్నారని నవ చైనా వార్తా సంస్థ తెలిపింది.

—

విమానంకూలి 25 గురి మృతి

న్యూయార్కు, డిసెం 1

అమెరికాదేశీయ సర్వీసుకు చెందిన ఒక విమానం ఐడిల్ వైల్డ్ విమానశ్రయంలో దిగుతూ కూలిపోయింది. విమానం కూలినపుడు నుంచుదట్టంగా యుండిందట. 46 గురు ప్రయాణీకులతో పాటు మొత్తం 51 మంది ఇందున్నారు. వీరిలో 24 గురు బ్రతికియున్నారట. 24 గురిలో 21 గురిని వైద్యశాలలో చేర్చారు. ఇద్దరు అగుపించుట లేదట. విమానం క్రాలగానే నిప్పంటి మండిపోయింది.

—

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘ సభ్యుడుగా శ్రీ శివరావ్ నియామకం

న్యూఢిల్లీ, డిసెం 1

విశ్వవిద్యాలయ గ్రాంట్లసంఘంలో శ్రీ దివాన్ ఆనంద్‌కుమార్ రిటైర్ కావడంచేత ఆయన స్థానంలో శ్రీ వి. శివరావు సభ్యుడుగా నియమితులయ్యారని, 1956 వ సంవత్సరపు విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘ చట్టంద్వారా సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఈ నియామకం జరిపిందని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నిన్న ఒక పత్రికా ప్రకటనలో వెల్లడిచేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలాఉన్నది: ఈ సంఘ సభ్యులుగా పదవీ కాల పరిమితి ముగిసిన మీదట కర్నాటక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ డి. సి. పావతే, పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసర్ ఏ. ఆర్. వాడియాలను ఈ సంఘంలో తిరిగి సభ్యులుగా నియమించడం జరిగింది.

—

రాయ్ సమాజాభివృద్ధి బ్లాకు

పశ్చిమ జర్మనీఅధ్యక్షునిచే సందర్శన

న్యూఢిల్లీ, డిసెం 1

పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డా॥ హెన్‌రిచ్ లూబ్కే భారతరాజధానినగరానికి 20మైళ్ళ దూరంలో ఉన్న రాయ్‌సమాజాభివృద్ధి బ్లాకును సందర్శింప వచ్చినప్పుడు ప్రజలు ఆయనకు అఖండస్వాగతంఇచ్చారు. ఆయనవెంట ఆయనసతీమణి శ్రీమతిలూబ్కేకూడా ఉన్నది.

జాతరిగ్రామంలో కొన్ని వేలమంది గ్రామస్థులు డాక్టర్ లూబ్కేకు ఆనందోత్సాహాలతో స్వాగతం చెప్పారు. గ్రామ సర్పంచి ఆయనకు పూలమాలలు వేశాడు. అనేకమంది బిడిపిల్లలు ఈదంపతులపై పూలవర్షం కురిపించారు. డా॥ లూబ్కేపశువుల ప్రదర్శనను, వ్యవసాయ ప్రదర్శనలను, పిల్లలపార్కును, పారిశ్రామికప్రదర్శనను మహిళా మండలిని, కమ్యూనిటీ కేంద్రాన్ని సందర్శించారు.

అటుతరువాత ఆయన కమలా నెహ్రూ పంచాయతీ శిక్షణ కేంద్రానికి వెళ్ళారు. అక్కడ ఆయనకు పంచాయతీరాజ్ మూలసూత్రాలను గురించి వివరించబడింది. ఈ శిక్షణ కేంద్రంలో డా॥ లూబ్కే పిల్లలకు ఆటవస్తువులు బహూకరించారు.

కేంద్ర సమాజాభివృద్ధి పంచాయతీరాజ్ సహకార వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. దే స్వయంగా వెంటఉండి డా॥ లూబ్కేకు ఈ సమాజాభివృద్ధి బ్లాకు అంశాలన్నీ చూపించారు.



రాష్ట్ర మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి గత నెల 28న మోమిన్‌పేట సమితి అధ్యక్షులు శ్రీ లాల్ రెడ్డి రక్షణనిధి విరాళముగా రూ. 18500లు వర్షు సమర్పిస్తున్నప్పటి చిత్రం.

కాశ్మీర్ సమస్యపై చర్చలకు షరతులు లేవు

సమస్య జటిలమైనదైనా రెండుదేశాలు సద్భావంతో చర్చలుజరిపితే పరిష్కార మౌతుందని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెం 1

కాశ్మీర్ సమస్య పరిష్కారార్థం భారత-పాకిస్తాన్ దేశాలు చర్చలు జరుపుటకు షరతులుగాని, లేక ప్రతిబంధకాలు గాని లేవని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిచట తెలిపారు.

గత రాత్రి కరాచీనుండి ఆవెరెల్ హారిమన్, ఢిల్లీనుండి డంకన్ సాండిస్ చేసిన ప్రకటనలపై అభిప్రాయం తెలుపుమని కోరినపుడు శ్రీ నెహ్రూ వారి ప్రకటనలు భారత ప్రభుత్వ ఉద్దేశానికి వ్యతిరేకంగా యేమీలేవన్నారు.

కాశ్మీర్ సమస్య చిక్కు సమస్యేనాదు జటిల సమస్య అని నిన్న నేను పార్లమెంటులో చెప్పాను. కాని యిరు దేశాలు సద్భావంతో పరిష్కారానికి పూనుకొంటే యితర సమస్యలను పరిష్కరించుకున్నట్లే దీనిని గూడ రెండు దేశాలకు గౌరవప్రదంగా, దేనికి నష్టం కలుగకుండా పరిష్కరించుకొనవచ్చని శ్రీ నెహ్రూ అన్నారు.

నెహ్రూ-సాండిస్ చర్చలు

బ్రిటిష్ కామన్వెల్త్ కార్యదర్శి డంకన్ సాండిస్ పాకిస్తాన్‌నుండి గత రాత్రి తిరిగి న్యూఢిల్లీకి వచ్చి శ్రీ నెహ్రూతో ఆయన పార్లమెంటులో చేసిన ప్రకటనను గూర్చి చర్చించారు. "లండన్ వెళ్ళేందుకై నేను కరాచీ వెళ్లాను. గత సాయంత్రం లండన్‌కు బయలుదేరుముందు నెహ్రూ ప్రకటన దృష్టికి తేబడింది. పాకిస్తాన్‌లో నెహ్రూ ప్రకటన మిశ్రమ విచారం కలిగించినందునయిదిపార్టీకి చారితియగూడదని భావించి తిరిగి వచ్చాల్సి వచ్చింది" అని సాండిస్ తెలిపారు. నెహ్రూతో చర్చించిన తర్వాత చర్చలు విశాల హృదయంతో జరుపుటకు హామీ లభించిందని ఆయన తెలిపారు.

భారత-పాకిస్తాన్ ప్రజలు కాశ్మీర్ సమస్యపై స్నేహ, సద్భావాలతో చర్చ జరుపుకోవాలని సాండిస్ రావల్పిండిలో కోరారు.

ఆవెరెల్ హారిమన్ గతరాత్రి కరాచీనుండి వాషింగ్టన్‌కు బయలుదేరుటకు ముందు నెహ్రూతో లోకసభలో చేసిన ప్రకటనను ప్రస్తావించగా కాశ్మీర్ సమస్య పరిష్కారానికి యెట్టి షరతులు లేకుండా సంప్రదింపులు జరుపుటకు ఆయన మాకు (సాండిస్, హారిమన్) హామీ యిచ్చాడు గనుక అట్టి హామీని ఆయన తప్పక పాటిస్తాడను నమ్మకముందని తెలిపాడు.

నాయకుల అభిప్రాయాలు

కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాల్సిన అవసరముందని, అందుకే వీలైనంత త్వరలో చర్చలారంభించాలని పాకిస్తాన్ భావిస్తున్నదని పాక్ విదేశీయాంగ కార్యదర్శి యస్. కె. దెహలవి తెలిపాడు.

భారత-పాక్ చర్చలు ఫలప్రదమైనదానను ప్రతిఘటించుటకు రెండు దేశాలు ఐక్యంగా కావాలని స్వతంత్ర పార్టీ నాయకుడు ప్రొ॥ యన్. జి. రంగా నిన్న ఒక బహిరంగ సభలో అన్నారు. హిమాలయ ప్రాంతాలకు ప్రత్యేక సైన్యాన్ని నిర్మించాలనిగూడ ఆయన సూచించాడు.

అఖిలభారత హిందూ మహాసభాధ్యక్షత వహించనున్న శ్రీ వి. జి. దేశపాండే చైనాను యెదిరించు ప్రయత్నంల

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

ఆదివారము 2-12-1962 హైదరాబాదు

ప్రాక్పశ్చిమ తత్వశాస్త్ర చరిత్ర: శ్రీ సరిపెల్లి వారి తెలుగు సేత

ఆచార్య మామిడిపూడి వేంకటరంగయ్య

సుప్రసిద్ధ విద్వాంసులగు శ్రీ సరిపెల్లి విశ్వనాథ శాస్త్రి గారు, "ప్రాక్పశ్చిమ తత్వశాస్త్రచరిత్ర"అను రెండు సంపుటముల ఉత్తమ ఇంగ్లీషు గ్రంథమును ఆంధ్ర భాషలోకి అనువదించి, ఆంధ్రభాషలో సమగ్ర తత్త్వ శాస్త్ర గ్రంథములు లేని కొరతను తీర్చి, హిందూ మత సంప్రదాయములకు తత్త్వములకు సంబంధించిన గ్రంథములు కొన్ని ఆంధ్ర భాషలో ఇదివరకు రచింపబడి యుండుట వాస్తవమే, కాని అవి భారత తత్త్వమునకు మాత్రమే పరిమితమైనవి. ఇదిగాక అవి చారిత్రక పరిణామ విధానానుసారము విమర్శాత్మకముగ వ్రాయబడినవి కావు. శ్రీ విశ్వనాథశాస్త్రి గారి అనువాదము ఇట్టిది గాక, ప్రపంచములోని సమస్త తత్త్వ శాస్త్రములను అధునిక విమర్శనాపద్ధతిని వివరించుచున్నది, అందుచేతనే వీరి గ్రంథమునకు తక్కిన గ్రంథములకు లేని ప్రాశస్త్యము లభించుచున్నది.

ఇంగ్లీషు మూలము

ఈ దృష్ట్యా ఇంగ్లీషులోని మూల గ్రంథములోని విశిష్టతను గుర్తించుట అవసరము. అవిశిష్టతను బట్టియే శ్రీ శాస్త్రిగారి అనువాద గ్రంథమునకు ప్రాముఖ్యము కలుగుచున్నది. ఇంతకు పూర్వము ఇంగ్లీషు భాషలో వెలువడిన తత్త్వశాస్త్ర చరిత్రలన్నియు పాశ్చాత్య ప్రపంచములో వర్ధిల్లిన తత్త్వములకు మాత్రమే పరిమితమై ఉండెను. ఆ గ్రంథములను వ్రాసిన వారికి భరతఖండమువంటి ప్రాచ్యదేశములలో సర్వతోముఖాభివృద్ధి గాంచిన తత్త్వశాస్త్రములుండిన వను విషయము తెలియియుండలేదు. తత్త్వశాస్త్రమునకు గ్రీసు దేశము జన్మస్థానమనియు, అది ఆధునిక యుగమున తక్కిన పాశ్చాత్య దేశములందు మాత్రమే వృద్ధిగాంచినదనియు, వారు భ్రమపడి యుండిరి. అందుచేత వారి గ్రంథములలో ప్రాచ్య దేశముల తత్త్వచరిత్ర వివరణమునకు ప్రవేశము లేదయ్యెను. సాధారణముగ ఇటీవలి కాలమున మన దేశమందును తదితర దేశములందును పాశ్చాత్య విద్యలకును గ్రంథములకును మాత్రమే ప్రాధాన్యము లభించిన కారణమున మన దేశములోని విద్యార్థులు గూడ పాశ్చాత్య గ్రంథములతో మాత్రమే పరిచయము గలవారై, ప్రాచ్యతత్త్వముల గురించిన జ్ఞానమును సంపాదింపలేనివారుగ నుండిరి. ఈ లోపమును తీర్చుటకు ఇంగ్లీషు భాషలో సమగ్రమైన ప్రాక్పశ్చిమ తత్త్వ శాస్త్రముల రెండింటిని గురించిన చరిత్రను రచించుటయే ఉత్తమ సాధనమన్న భావముతో మనకు స్వాతంత్ర్యము లభించినతర్వాత ఏర్పడిన జాతీయ ప్రభుత్వములో విద్యాశాఖా మాత్యుడుగ నుండిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు విశ్వవిఖ్యాత తత్త్వవేత్తయగు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి యాజమాన్యమున నిపుణులతో కూడిన ఒక సంఘమును నియమించి, ఇట్టి గ్రంథమును రచించుటకు వారు పూనుకొనవలసినదిగా ఆదేశించిరి. ఆ సంఘము వారు భరత ఖండములోని విశ్వవిద్యాలయములలో ప్రసిద్ధిగాంచిన తత్త్వ శాస్త్ర ప్రవీణుల యొక్కయు ఇతర దేశములలోని విద్వాంసుల యొక్కయు సహాయముతో రెండు సంపుటముల ఇంగ్లీషు గ్రంథమును ప్రకటించిరి. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు సంపాదకీయ సంఘమునకు అధ్యక్షులగుటయు, విఖ్యాతులనేకులు వారివారి అభిమాన విషయముల గురించి పరిశోధనాత్మకములైన వ్యాసములను వ్రాయుటయు ఈ గ్రంథము యొక్క ప్రాశస్త్యమును తెలియపరచుచున్నవి. ప్రపంచములోని సమస్త తత్త్వముల గురించిన ప్రథమ చరిత్ర గ్రంథమిదియని చెప్పుటలో ఏలాటి అతిశయోక్తి లేదు. ఇట్టి విశిష్టతగల గ్రంథమును ఆంధ్రభాషలోకి అనువదించి శ్రీ సరిపెల్లి విశ్వనాథశాస్త్రి గారు స్వయముగ ధన్యులగుటయే గాక ఆంధ్రుల ప్రశంసకు పాత్రులైరి.

అనువాదము

ఈలాటి గ్రంథమును అనువదించుటకు అధమము మూడు భాషలయందు ఇంగ్లీషు, సంస్కృతము, ఆంధ్రము లందు-పరిపూర్ణ పాండిత్యము అవసరము. ఇదిగాక తత్త్వ శాస్త్రములతో కూడ కొంత పరిచయము కావలసియున్నది. శ్రీ విశ్వనాథశాస్త్రిగారికి మూడు భాషలయందు పాండిత్యమున్నందునను, భారతీయ తత్త్వ శాస్త్రములతో వారు పరిచయము కలవారగుటచేతను వారి అనువాద కార్యభారమును వహించి దానిని విజయవంతముగ కొనసాగించ గలిగిరి.

దీనినిఅనువదించుట సులభసాధ్యము కాదు, మొదటి సంపుటములో అత్యధిక భాగము భారతీయ తత్త్వ చరిత్రను వివరించుచున్నది. ఈ తత్త్వము వేదములతో ప్రారంభమై ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రములు, షడ్దర్శనములు, ద్వైతాద్వైత విశిష్టాద్వైతములు, శైవ, వైష్ణవములు, జైన బౌద్ధములు మొదలైన వానిద్వారా శాఖోపశాఖలుగ వృద్ధి గాంచెను. ఈతత్త్వములన్నియు భారతీయ సాంప్రదాయములకు చెందినవగుటచేత వీని వివరణమును ఆంధ్రీకరించుట కష్టసాధ్యము కాకపోవచ్చును. వీనిలోనిభావములు, వీనియందు వాడబడినపరిభాష మన విద్వాంసులకు చిరపరిచితములు. కాని, చైనా జపాన్ల యొక్కయు, వివిధ పాశ్చాత్య దేశములలో వర్ధిల్లినట్టియు తత్త్వశాస్త్రములు ఇట్టివి కావు. వీనిలోని సిద్ధాంతములు, భావములు, పరిభాష ప్రత్యేకములు. వానిని అర్థము చేసుకొని, ఆ పరిభాషకు తగినట్లు ఆంధ్రములో పరిభాషను కల్పించి, ఆ భావములను ఆంధ్రభాషలో సరళముగను మప్పష్టముగను వ్యక్తపరచుట ఎంతో కష్టముతో కూడుకొనినవని. ఇట్టిపని ఇదివరకు జరిగియుండలేదు. శ్రీ విశ్వనాథ శాస్త్రి గారిది ప్రథమ ప్రయత్నము. ఈవిదేశీయతత్త్వములన్నియు ఒకమార్గము ననుసరించి, ఒక భావమును వ్యక్తపరచునట్టివికావు. మన తత్త్వశాస్త్రములో నుండు శాఖోపశాఖలకన్న ఎక్కువ శాఖోపశాఖలు ఇందుగలవు. వీని అన్నిటిలోని సత్యములను పూర్తిగా కాకపోయినను కొంతవరకైన గ్రహించగలిగినగాని, వీనిని గురించి ఆంధ్ర భాషలో వ్రాయుట సాహసమనియే చెప్పవచ్చును. కాని శ్రీ విశ్వనాథశాస్త్రి గారు ధైర్యమువహించి, ఆత్మ విశ్వాసముతో ఈమహత్తర కృషికి పూనుకొనిరి, మూలములోని ఒక్కొక్క వాక్యమును వీరు ఏలాటి లోపము లేక అర్థము చేసుకొని అనువదించిరా అనిన, అక్కడక్కడ కొన్ని లోపములున్నవని చెప్పకతప్పదు. అనువాదమును తొందరగ ముగింపవలసిన కారణమున అనైచ్ఛికముగ అట్టి లోపములకు గ్రంథములో ప్రవేశము కలిగియుండవచ్చును. కాని వాని సంఖ్య చాలతక్కువ. మొత్తము మీద శ్రీ శాస్త్రిగారు మూలములోని భావములను సుస్పష్టముగ వారి అనువాదములో సంఘటితపరచగలిగిరి.

ఈ అనువాదమును విమర్శించువారు ఒక విషయమును గుర్తించుట అవసరము. తత్త్వ శాస్త్రము ఒక సాంకేతిక శాస్త్రము. ఇంగ్లీషులో ఈగ్రంథమును వ్రాసినవారు పండితులు సద్దేశించియే దీనిని వ్రాసిరిగాని సామాన్యుల సుద్దేశించిగాదు. తత్త్వశాస్త్రమును అభిమాన శాస్త్రముగ అధ్యయనించినవారికి వివిధ తత్త్వముల లోని విశేషములనువిమర్శాత్మకముగ వివరించి ఎరుకపరచుటయే రచయితల ఉద్దేశము. అనువాదము కూడ దీనికి అనుగుణముగ నుండుటలో ఆశ్చర్యములేదు. గ్రంథములో వివరింపబడిన విషయములు. ఆంధ్ర భాషలో గొప్ప పాండిత్యములేని సామాన్యులకు అర్థమగుట లేదను విమర్శ ఇట్టి అనువాద గ్రంథములకు వర్తించదు. వేదాంత సూత్రములను, భగవద్గీతను శంకరుని అద్వైతమును సామాన్య ప్రజలు అవగాహనముచేసుకొనుట పాధ్యముకానట్లే పాశ్చాత్య తత్త్వవేత్తలగు ప్లేటో, అరిస్టాటిల్, కాంట్, హీగిల్, మొదలైనవారి తత్త్వములను కూడ సామాన్యులు అర్థముచేసుకొనుట కష్టము. ఇందుకు కారణము భావశాలిన్యము గాని భాషాశాలిన్యము కాదు. అందుచేత అనువాదము సామాన్యులు అర్థము చేసుకొనుటకు తగినట్టుగ లేదను విమర్శ పందరోచితము కాజాలదు. సామాన్యులు అర్థము చేసుకొనగల భాగములు అనువాదములో పూర్తిగా లేకపోలేదు. ప్రథమ సంపుటములో ఆగమనిగమములు, వేదములు, ఇతిహాసములు, పురాణములు, మను ధర్మశాస్త్రము, కాటిల్యుని అర్థశాస్త్రము మొదలగు విషయములను గురించిన వివరణములు అందరి అందుబాటులో ఉండునవి. కాని మొత్తముమీద ఇది పండితుల నుద్దేశించి వ్రాయబడిన గ్రంథమను విషయమును జ్ఞాపకముంచుకొనవలెను.

ప్రత్యేక ప్రాధాన్యము

ప్రస్తుత కాలమున ఈఅనువాదమునకు ఒక ప్రత్యేక ప్రాధాన్యము కలదు. విశ్వ విద్యాలయములలో ఉన్నత శాస్త్ర విద్యను దేశభాషల ద్వారా బోధించవలయునను ఆశయము దేశమందంతట వ్యాపించియున్నది. కాని ఇది ఆకరణ యోగ్యమగుటకు పూర్వం వివిధ శాస్త్రములకు సంబంధించిన ఉత్తమ గ్రంథములు దేశ భాషలలో ప్రచురింపబడవలసి యున్నది, తత్త్వశాస్త్రము ఇట్టి శాస్త్రములలో ఒకటి ప్లాటోనిజం, రేషనలిజం, ఐడియలిజం, ప్రాగ్మాటిజం, ఎగ్జిస్టెన్షియలిజం, లాజికల్ పాజిటివిజం మొదలగు తత్త్వములను విద్యార్థులకు బోధించుటలో శ్రీ విశ్వనాథశాస్త్రి గారి అనువాదము ఎంతో సహాయకారి కాగలదు. ఇట్టి గ్రంథములను రచించ దలచినవారికి ఇదిమార్గదర్శి అగుచున్నది.

గనుక, మూల గ్రంథము యొక్క ప్రాశస్త్యమునుబట్టియు, అనువాదములోని నైపుణ్యమును బట్టియు, శ్రీ విశ్వనాథశాస్త్రిగారి గ్రంథము పండితుల మన్ననకు పాత్రము కాగలదని విశ్వసించుచున్నాను. ఇట్టి ఉత్తమ గ్రంథమును తెలుగులో ప్రచురించిన ఆంధ్రసారస్వత పరిషత్తుకృషి అత్యంత ప్రశంసనీయము.

(దీని రెండు సంపుటముల వెల రు. 20)

సంత్ కబీరు-ప్రేమతత్త్వము

శ్రీ ఆవులపురుషోత్తము

'త్రిమూర్తులు'

ఎవరోయి, ఎవరు
ఎవరు వారు?
ఆకాశంలో ముగ్గురు
మెరుస్తూ నిలుచున్నారు!

మానవత కువదేష్టులు
మహనీయులు, స్వాములు
మానవాళి బ్రతుకులు
మార్చిన తథాగతులు.

ఎవరోయి, ఎవరు
ఎవరు వారు?
తలెత్తి చూస్తే వారు
తలమీదే వున్నారు!

తల్లిని మంచుకొండ
గుండె ప్రిదిలిపోకుండ
కావు కాయ కావనులు
శాంతి ప్రియమానసులు.

జన్మభూమి; కదంభూమి
కాగజూచి, భిన్నపడిన
నిన్నటి లోకశాంతి దూతలు
ఎన్నటికైన భ్రాంతి దాతలు.

ఎవరోయి, ఎవరు
ఎవరు వారు?
ఆకాశంలో ముగ్గురు
ఆసియా తిలకిస్తున్నారు!

వారే కారణ జన్ములు
వారే కరుణా మూర్తులు
"బుద్ధమూర్తి"-"లావోజీ"
"కన్‌ఫ్యూషియస్"-భాయీజీ.

తెల్లని మంచుపైన
ఎర్రని రక్త మొడుపువారు?
ఎంత ప్రేమ మనుషులన్న
ఎవరువారు, ఎవరువారు?

జంతుబలి-జీవహింస
జగతి జరగనీక, యుద్ధ
మనలుకూడదన్న బుద్ధిజీవులు
అహింసావతార "త్రిమూర్తులు"

—"వజ్రపాణి"

ఆధునిక కాలమున "ప్రేమ" యను శబ్దము శాసనమునకు పర్యాయపదముగా ప్రయోగింప బడుటచే నీపదమునే కలుషిత మొనరించి జనులు నీచత్వమాపాదించిరాయని తోచుచున్నది. దీనికి తోడు వ్యభిచార మాచారముగా, లేశ దోష రహితముగపాటింపబడు సంఘములలో ప్రేమయే భగవంతుడనుటచే ఈ పవిత్రమైన ఆర్యోక్తి శామదాసులై చెడు తిరుగుళ్ళు తిరుగ మఱగిన వామాచార పరాయణ శిశ్నాదులగు భోగ పరాయణుల స్వకపోల కల్పితమా యని సందియము పొడముచున్నది. ఇదిగాక పైపెచ్చు నిర్మల ప్రేమతత్త్వోపాసకులై తమ జీవితములను చరితార్థ మొనరించుకొనిన పరమ భక్తాగ్రగణ్యులగుభాగవతోత్తముల అమూల్య ప్రేమ ప్రబోధములను మాత్రమే గాక అవతార పురుషుల ప్రేమ తత్త్వమును సయితమవ హాస్య మొనరించి వారిని లొజ్జ చూపుతోఁజూచి ఆత్మవంచన మొనరించుకొనుటకు కారణభూతులగుచున్నారు. అయ్యో! ఎంతటి వైచిత్యమునకు పాల్పడిరి.

వాఙ్మయములోని శబ్దములొక్కొక్కప్పుడిట్టి విపరీత వైచిత్యార్థములకు రత్తాధిత్యముగాకట్టిపెట్టి బలిచేయుట ఘోరము! దౌర్భాగ్యము! దౌష్ట్యము ఇంత మాత్రము చేతలోకము గొడ్డుపోలేదు. ఇచ్చట సునిశిత దృష్టిగల ప్రజ్ఞాశాలురకు కఱవులేదు.సూక్ష్మగ్రాహులు, పశ్చాన్వేషకులు లేకపోలేదు. ఉన్నదున్నట్లుగ జూచేత్రివిధ దర్శకులకు కొరతలేదు. కాని పైన చెప్పిన విధముగ,ప్రేమను కామముగా, కామమును ప్రేమగా, పాముని త్రాడుగా, త్రాటిని పాముగా ఉన్నదానిని లేనట్లుగ, లేని దానినున్నట్లుగ స్వార్థమును పరమార్థముగ, పరమార్థమును స్వార్థముగా, ధర్మము నధర్మముగ, అధర్మమును ధర్మముగా కార్యము నకార్యమును కార్యముగా భావించుటయే మాయా లక్షణము. దృష్టి వైపరీత్యము, ఆభాసము అజ్ఞానము దీనినే గీతాచార్యుడు మోహనమ్యాన యోగము 31 వ శ్లోకములో "యయాధర్మ మధర్మంచ కార్యంచాకార్యమేవచ అయథావత్ప జానాతి బుద్ధిస్సా పార్థరాజసీ" అనగా రాజస బుద్ధి అని సెలవిచ్చినాడు.

కబీరు కారణజన్ముడు అతడు జగద్గురువుల కోవలో చేరతగినవాడు. అతని జీవితమంతయు విచిత్ర సంఘటనలతో నిండి యున్నది. అతని జనన మరణ ఘట్టములున్ను అతివిచిత్రమైనట్టివియే, కబీరునకు కులమత గోత్రములంట గట్టుట పాడికాదు. కబీరు హిందువు మరియు అతడు హిందువు కాదు. హిందూ భావనలవైపే నత డెక్కువ ధ్యాన యుంచుట చేత నతడొక హిందువు. కబీరు రామనామమును జపించుచుండెను. అతడు హిందూ మతాచార్యుడగు రామానందుల వారికి శిష్యుడు హిందూ మత స్థుడగు ధర్మదాసునకు గురుఁడు అతని భక్తిమార్గము హిందూ సంప్రదాయ సిద్ధమైనదే. హిందువులు అస్పృశ్యత, కులమతాచార కట్టుబాట్లకు లోబడిన వారైనను, వారిలో అధిక సంఖ్యాకులితని శిష్యరికము నంగీకరించిరి. ఈ భాగ్యము నేటి వఱకు హైందవేతరుడైన ఏ ఆధ్యాత్మిక ప్రబోధకునకు లభించియుండ లేదు! చివర దశలో నతడు తనగురు పీఠమును, హిందూ జాతికి చెందిన ధర్మదాసునకర్పించెను. ఇప్పటికిని కబీరు పంథాను హిందూ మత సంఘములలో పాటించగనే పరిగణింపబడుచున్నది. అయ్యది హైందవేతరమని ఎవ్వరును చెప్పజాలరు చెప్ప సాహసింపరు. కాశీలో కబీరుచోరా మరియు దానికి సంబంధించిన ఆస్తిపై హిందూ శిష్యులకే స్వామ్యముగలదు ఇదిగాక పక్షపాతముతో గూడుకొనిన మహమ్మదీయ (నిరంతర) పరిపాలనా కాలమున, అంత స్వాతంత్ర్యముగ. అంత స్వార్థత్యాగముగ. అంతసాహసోపేతముగ, అంత ప్రాణమిత్రునిగ, హిందూ మతపక్షమవలంబించిన ధర్మపరాయణుడు హిందువుగాక మరెవ్వరు?

అతడు హిందువుకాదు. ఏంయన అతడు ఢంకా కొట్టినట్లు చైతన్య స్వరముతో హిందూమతాచారములను అంధ శ్రద్ధలను, మూఢవిశ్వాసములను అర్థములేని ఆచారములను, హాస్యాస్పదమైన మతకట్టుబాట్లను, అవివేకకరమైన నియమములనన్నింటిని నిందించి ఖండించెను. వాని నెట్టి పరిస్థితులలోను సమర్థించుటకు బూనుకొనలేదు. అతి ధైర్యముతో, సత్యాశ్చర్యకరముగ, సత్యంత సత్యస్థిరయిర్యములతో వానినిత్యక్తి రేఁచెను.

కబీరు దాసు మహమ్మదీయుడే మరియు నతడు మహమ్మదీయుడు కాడు! అతడేహేతువు చేత మహమ్మదీయుడనగా మూరా, నేమా అను పేర్లు గల సాలెవృత్తిచే జీవించు మహమ్మదీయ దంపతుల యింట పెరిగెను. వారుభయులుధాలునల్లారు ముద్దుగా తను కుమారుడని భావించుచుండిరి కబీరు కూడ వారిని మహాసితరులవలె గౌరవించి ప్రేమించుచుండెను. తాత తండ్రుల నుండి వచ్చు సాలెవృత్తిని నిర్వహించుచు పారమార్థిక చింతన గల మహమ్మదీయులవలె నాతడు న్యాయ జీవితము గడుపుచుండెను. మహమ్మదీయుల మైత్రి అతనికితప్పని పరిగా పుండెడిది ఆ కాలమున ఫకీర్లు, వలీలు, సూఫీలు, మహమ్మదీయ సాధువు లెక్కువగా నతనియింటికి వచ్చి సాంగత్య లాభమును పొందుచుండెడువారు. ఆయనకు మహమ్మదీయ శిష్యులు కూడ అనేక మంది కలరు. మహమ్మదీయులతని నసాధారణగురువుగా భావించుచుండిరి. ఇప్పటికినట్లే భావించుచుందురు. మగహర్ అను ప్రదేశమున బిజిలీఖాన్ అను నాతనిచే నిర్మింపబడిన గోరీ యిప్పటికిని మహమ్మదీయుల స్వాధీన మందున్నది.

అతనికి మన్నతులు కాలేదు. ఈ కారణమున అతడు మహమ్మదీయుడు కాడు. అతడు మరచి పోయి యైనను మహమ్మదీయ ధర్మముల నసృష్టించలేదు. ఒక ప్రక్కనతడు మక్కాకేగుట రోజా ఉపవసించుట, నమాజు చేయుట మొదలగు వానిని వ్యతిరేకించిన మరి యొకపార్శ్వమున నాతడు బలి, మాంసభక్షణలను తీవ్రముగ ఖండించెను. ఇట్టి కార్యము నేటి వఱకే మహమ్మదీయుడును చేసియుండ లేదు.

కబీరు హిందువుకాడు, మహమ్మదీయుడుకాడు. కాని వారిరువురికి ముక్తి మార్గ ప్రదర్శకుడైన మహనీయుడు. సత్యాన్వేషకుడు. మొత్తం మీద కబీరు కులమత భేదములతీతుడు. సచ్చిదానంద స్వరూపుడు. అనగా శాశ్వతమైన ఉనికి గల జ్ఞానానంద స్వరూపుడు. జనన మరణ హేతుడు.కబీరుశబ్దమునకర్థం గొప్పవాడులేక గురువు. అతడు హిందూ మహమ్మదీయుల కొఱకు సమానముగ సంత్ సద్గురు పీఠమధిష్ఠించి దురాచార దుర్మతఖండన గావించిన మహాత్ముడు. అతడు నిష్కామ కర్మిష్ఠుడా? కాదు కాదతడు రామభక్తుడు. అతడు కేవల మొకభక్తుడేనా? కాదు కాదతడు కఠిన యోగ సాధన లందారి పొందిన యోగ యోగీశ్వరుడు. అందెవేసిన చేయి. కబీరు కేవల మొక యోగి పుంగవుడేనా? కాదుకాదతడు సాంఖ్యకార కామనస్కముల తుణ్ణముగ నెఱింగిన తత్త్వజ్ఞానఖని. శిఖామణి. అతడెవరగునో ఎవరు కాడో నిర్ణయింప నేరితరము,

భారత దేశము నందుదృవించిన మహాపురుషులలో, పరమ సంతులలో కబీరొక అపురూపమైన వ్యక్తి అట్లు కాదు అపలతడు పుట్టి నాడనుటయే తప్పు. అతడయోని సంభవుడు అతడు, జ్ఞాన స్వరూపుడగు శ్రీ శుకులవారి అవతారమని శ్రీమాన్ అయ్యంగార్ సూరిగారు తమ "మహాభక్త విజయములో సెలవిచ్చియున్నారు. నిజమున కాతనినొక వ్యక్తిత్వ మాపాదించుట, నామ రూప కల్పితుడనుట కబీరు పంథాను స్థాపించిన మత ప్రవక్తయనుట, గొప్ప తాత్వికుడు, అనుభవజ్ఞుడు యోగ రహస్యము లన్నింటి నెరిగిన అసాధారణ యోగిపుంగవుడనుట, అనన్య సామాన్య ప్రజ్ఞాధురీణుడుఅతీంద్రియజ్ఞానము కల్గిన అత్మజ్ఞుడు, రాజయోగము నాచరణలో పెట్టిన ఆదర్శ గృహస్థుడు. వివిధ మతములయందలి విభేదములను నశింపజేసి, సర్వమత సామరస్యమును బోధించి, విశ్వమానవ సౌభ్రాతృత్వమును వ్యాపింపజేసిన విశ్వజనీన మత ప్రచారకుడనుట, సంత్ మత ప్రవర్తకుడనుట, మన మనోవిశ్వాస నూచక పరిజ్ఞానమును వ్యక్తిత్వమును మాత్రమే వెల్లడి చేయుచున్నది కాని ఆయన యథార్థతత్త్వమును గాని ఆ పరమ సంత్ సద్గురుమూర్తి వ్యక్తిత్వమును మాత్రము రుజువుపరచుటలేదు. ఈవిషయమును నిరూపించుట కితరుల రచనల నాధారముగా దీసికొనుట కన్న కబీరు తాను స్వయముగా చెప్పిన అమృత వచనముల్లే పరమాధారములుగా గైకొనుట సమంజసము చూడుడు.

సీ॥ ఏప్రదేశము నుంచి యేతెంచినాడనో, ఎఱుగలే రెవరైన నెఱుకవీడి మాయలంపట జిక్కి మసలును జగమెల్ల, నామర్మ మెఱిగెడు వాఁడుదేడి మాతృ గర్భము జొచ్చి మనుజాకృతిని దాల్చి, లోమిక మాంసాదుల బుట్టనేను శాశ్వతా పరిసర శాశ వమ్మ నయందు. బాలు రూపమున్న బాలకుమైతి.

గీ॥ సాలెవా డొక్కరుడు నన్ను సరగు వగనె గగన వాయువుల్ నాలోన గలుగ నెవుడు అవని నాధ్యాత్మ రూపమై నలరునాను మేను, రక్త మాంసాసుల బూన నేను; జ్ఞాన విజ్ఞానములె నేను శాశ్వతముగ.

గీ॥ "అపరిమితమైన శాయంబు నౌదు నేను, అరయ పురుషోత్తముడ నౌదు బరగుదేను కలుషహారిణి శబ్ద ప్రవాహి"నను, శబ్దవేది యన ఈశ్వర స్వామియా కబీరుదాసుండు గురుమేరు ధీరుడనియె.

వాస్తవమునకు కబీరు ప్రేమారాధకుడు. కబీరు మతము ప్రేమ మతము. ప్రపంచములో గనుపించు నాధ్యాత్మిక సాధనలన్నియు ప్రేమ మార్గములే. నిజమునకు ప్రేమయే సర్వము భగవంతుడు ప్రేమ స్వరూపుడు. భగవంతుడనిన ప్రేమయే. సూర్య కిరణములు ప్రపంచములో నెల్లెడ వ్యాపించునట్లు ప్రేమ భావలు ప్రభు చరణములనుండియల్వెడలి ప్రతిచోట తన మండలి నేర్పఱచు కొనియున్నవి. ఎన్నైనతె ఆకర్షణీయ శక్తులున్నవో అవియన్నియు ప్రేమయే. సృష్టి నిర్వహణలో జాగోగులు చేయునట్టి ప్రాకృత శక్తులన్నియు ప్రేమయే. ప్రేమ బలము చేతనే గ్రహములన్నియు సూర్యుని చుట్టు పరిభ్రమించుచున్నవి. ఆకులతో, కోమల నవపల్లవములతో మొగ్గలతో పుష్పలతా గుచ్ఛములతో వెల్లివిరిసి వృక్షములు నేత్ర పర్వమొనరించుట ప్రేమచేతనే. మానవుని సంకుచిత స్వభావమును లయింపజేయుచు పతని ప్రకృతి పంకకంతకు విస్తీర్ణము గావించు శక్తి ప్రేమయందుగలదు. ప్రేమించుట మానవుని స్వభావములోనె యున్నది. అది యతనికి నేర్చుకొనుట వలన యబ్బినది కాదు. తనకుదాను గల్పించుకొనినది కాదు. తానే యంతటనిండి యున్నానవెడు పరమసత్యమును అజ్ఞానపూర్వకముగా నైనను అనుభవములోనికి దెచ్చుకొనుట వలననే మానవుడు ప్రేమింపగల్గుచున్నాడు. దేనిచో నొక వ్యక్తి రెండవ వానిని ప్రేమించుట కేమి హేతువు? సముద్ర జలబిందువు

శేష వేఠి చూడుడు

దేశంలో దొంగవ్యాపారాన్ని అరికట్టే అవసరం

(ప్రొఫెసర్ బి. ఆర్. షెనాయ్)

ఏదయినా ఒక దేశం యొక్క సౌభాగ్య పరిరక్షణకు అగ్రిశాసనాలను పటిష్టం చేసుకోవటం చాలా ముఖ్యం. అటువంటి కార్యక్రమాలలో దొంగవ్యాపారాన్ని అరికట్టటం, దొంగ వ్యాపారులను పట్టి కఠినంగా శిక్షించటం మొదలయినవి ఎంతో అవశ్యక మైనటువంటివి.

ఈ రకమయిన వ్యాపారం లైసెన్సులను సంపాదించుకోవటంలోనూ, ఆయా కార్యక్రమాలలో ప్రభుత్వ కాంట్రాక్టులను సంపాదించుకోవటంలోనూ జరుగుతూ ఉంటుంది. ఈవిధముగా జరిగే దొంగ వ్యాపారము సాలీనా రు.750,00,00,000ల మేరకు ఉండవచ్చని అంచనా వేయవచ్చు ఇందులో ఎక్కువ భాగం అంటే సాలీనా నాల్గువందలకోట్ల రూపాయల వరకూ ఇతర దేశాల నుండి వస్తువులను దిగుమతి చేసుకునే సందర్భంలో లైసెన్సుల రూపంలోనూ, 260 కోట్లు పబ్లిక్ రంగంలో జరిగే ఆయా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే కాంట్రాక్టుల సందర్భంలోనూ, మిగిలినభాగం కంట్రోళ్ళు, పర్మిట్లను పొందే దశలోనూ జరుగుతోంది.

ఇలాటి వ్యాపారానికి ముఖ్యంగా ఆయావస్తువులను ఇచ్చే బాధ్యతగల అధికారులే కాకుండా, జాగ్రత్తగా చూసే రాష్ట్రాలలో లంచగొండితనాలకు పేరుపడ్డవాళ్ళు మరొకరు ఉన్నారని తెలుస్తుంది. వారెవరంటే ప్రభుత్వంమండి ఆయావస్తువులను తీసుకొని ప్రజలకు అందిస్తూ ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్యన ఉండే దళారీలూ, మధ్యవర్తులూ, తదితరులూ.

దొంగ ధన ప్రమాణం

ఈవిధమైన వ్యాపారాలలో సంపాదించిన ధనం ఏమంత తక్కువైందేం కాదు. ఈమధ్యకాలంలో ప్రజలమధ్య వినిమయంలో ఉన్న ఆర్థిక వనరులను సైతం భయపెట్టి అ కట్టుకోగలిగినంత మేరకు ఆ దొంగధనం ఉందంటే దాని ప్రమాణమూ, ప్రభావమూ మనకు అర్థమవుతుంది. 1951-52సంవత్సరాల మధ్యకాలంలో ప్రజల వాడకంలో ఉన్న ధనం, మొత్తం మనకున్న దానిలో 69.5 శాతం. ఆ వృత్తినుండి గ్రామీణ ప్రజలకన్న బ్యాంకింగ్ వ్యవహారాలతో ఎక్కువ సంబంధ బాంధవ్యాలున్న, అభివృద్ధి సాధించిన పారిశ్రామికరంగ ఆర్థికస్థితి సాలీనా 9.2 శాతం చొప్పున ఇప్పటికి 92శాతం వరకు విస్తరిల్లింది.

1960-61 లో అంతమైన దశాబ్దములో పైవిధమయిన అక్రమ లాభాలు సాలీనా సరాసరి మనకు లభించే జాతీయాదాయం.

దీన్ని ఇలాగే సాగనిస్తే-ఆలా గూడుకట్టుకున్న యీఅక్రమలాభాలు అరికట్టటానికి వీలులేనంత ప్రమాణములో పెరిగి దొంగ వ్యాపారం విరివిగాసాగి ప్రమాదభరిత మవుతుంది. ఇంకోవిషయం ఏమంటే ఇలా సంపాదించిన దొంగధనాన్ని, మంచిగా వినియోగించే అవకాశాలుకూడా చాలా మంది వ్యాపారస్తులకు తెలుసు. అలాటివాటిని కొన్ని పరిశీలిద్దాం.

సాధారణంగా ఇలాంటివి జరగటానికి గృహసంబంధమయిన ఖర్చులు, వినిమయాలలో ఎక్కువ అవకాశాలున్నాయి. ఉదాహరణకు, ఒకదొంగ వ్యాపారి తనకున్న గృహసంబంధమయిన ఖర్చులకు నెలకు 8,000 రూపాయలైతే లెక్కలో రు. 1,000లే చూపిస్తాడు. దానివల్ల రు. 2,000లు దొంగతనంగా సంపాదించగలడు. ఇతర కాకా బహిరంగంగా చేయవలసిన ఖర్చుతగ్గి దానిస్థానే యీదొంగ వ్యాపారంలో లాభించినదాన్ని అటువాడుతాడు. ఆఖర్చులకుకేటాయించిన ధనం అదా అవుతుంది.

ఇదే సూత్రం వివాహాలు, గృహనిర్మాణం, తదితర ఖర్చులకు అన్వయిస్తే ఎక్కువ మొత్తాలు దొంగ ధనంగా మారుతుంది. ప్రభుత్వాన్ని దగా చేసేవాళ్ళు సాధారణంగా గృహ సంబంధమయిన ఖర్చుల సందర్భాలనే ఎన్నుకుంటారు. ఒకడు 1,50,000 రూపాయలు ఖరీదుచేసే నివాసయోగ్యమైన భవనం కొనిరు. 60,000లకు కొన్నట్లు లెక్కరాస్తాడు. అంతకుముందు లాభించిన దొంగధనం మిగిలిన రు. 90,000లకు జమకట్టాడు. కనుక దొంగధనం బహిరంగవినియోగానికి వచ్చిందన్నమాట.

దొంగధన వినియోగం

ఈవిధంగా గణనీయమైన మేరకు దొంగధనాన్ని కూడా వినియోగించడం వ్యాపారస్తులు చేస్తూంటారు. ఉదాహరణకు, బూతచంద్ అనే వ్యాపారస్తుడు ఉన్నాడనుకోండి. అతను తన దగ్గరున్న పురాతన వగలనూ, నాణాలనూ సుమారు రెండు లక్షలు విలువచేసేవాటిని చిమన్‌లాల్ అనే మరో వ్యాపారికి అమ్మినట్టు అక్రమ లెక్క చూపిస్తాడనుకోండి. చిమన్‌లాల్ కూడా తన ఖాతాలో బూతచంద్ నుండి నగలు తీసుకొని రెండులక్షలు రొక్కరూపంలో చెల్లించినట్లు ఖర్చు రాస్తాడు.

అసలు యీవ్యాపారం జరగనే లేదనే విషయం ఇక్కడ మనం గమనించాలి. నగలు తీసుకోటంగానీ, డబ్బివ్వటంగానీ ఏమీ జరగలేదు. ఇప్పుడిక బూతచంద్ సమస్యతీరింది. తను యీ విధంగా సంపాదించినట్టు దొంగధనం రెండులక్షలు బ్యాంకులో దాచుకోవచ్చు. కానీవచ్చిన చిక్కల్లా చిమన్‌లాల్ కే. తానసలు కొనని వస్తువులకు రెండు లక్షలు చెల్లించినట్టు కనిపిస్తే ఇన్‌కంటాక్సువారి చేతిలో చిక్కాడన్నమాటే.

కనుక చిమన్‌లాల్ తనకొలుగోలు అమ్మకాలు సమానముగా చూపించడానికి తాను కొన్ని నగలను కంపాలికిచ్చి వాటిని కరిగించినట్టూ, అనేక రసాయన ద్రవ్యాలను అందుకోసం తెప్పించినట్టూ ఖర్చురాస్తాడు. ఈ సంద

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

2-12-1962 ఆదివారమునుంచి 8-12-1962 శనివారమువరకు

గ్రహగతి: కర్కాటకములో కుజ, రాహువులు- తులలో శుక్రుడు- వృశ్చికములో రవి, బుధులు- మకరములో శని, కేతువులు-కుంభములో గురుడు- మకర, కుంభ, మీన, మేషములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. లాభప్రదమైన కాలము, సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, శత్రుభీతి, వైర్యము, క్లేశము, అనారోగ్యము సంప్రాప్తమవుతవి. 2, 3 తేదీలు మంచివి. అశ్విని-క్రయవిక్రయ మూలక ధనలాభము. 2 ఇష్టమిత్రి గోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 6 బంధుదర్శనము మృదు మధురవచార్థ భక్షణము. భరణి-మాతన వ్యాపార ప్రయత్నము, 2 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన, 7 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ. కృత్తిక-యత్నకార్యదీక్ష. 8 ఇష్టమిత్రిగోష్ఠి అన్యసహాయాపేక్షణ బంధుదర్శనము నాటకములు సినిమాలు చూచుట, ఇష్టమిత్రిగోష్ఠి వినోద క్రీడాసక్తి.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, ధనసష్టము, కుటుంబ అరిష్టము, వ్యసనము, అనారోగ్యము, క్లేశము సంప్రాప్తమవుతవి. 2, 3 తేదీలు మంచివి. రోహిణి-వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 2 బంధుదర్శనము. ధనలాభము. 7 బంధుదర్శనము వాట్యదర్శనము, 8 ఇష్టమిత్రిగోష్ఠి చిత్రవస్త్రధారణ, మృగశిర-స్వాధికారాభివృద్ధి. 4 ఇష్టమిత్రిగోష్ఠి స్వకార్యానుకూల్యము, 8 బంధుదర్శనము అన్యస్థల నివాసము ఇష్టమిత్రిగోష్ఠి స్వేచ్ఛావిహారము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. సంతాన శ్రేయస్సు ఘనగూడుతుంది. ఆభరణప్రాప్తి యుండగలదు. కాని కలహము, హాని, విడువని వ్యయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 6, 7 తేదీలు మంచివి. ఆర్ద్ర-మిత్రజననసలాపము. 4 బంధుదర్శనము అప్రియవార్తా శ్రవణము. 6 బంధుదర్శనం మానసోల్లాసము. పునర్వసు-వంచకులైన మిత్రులవల్ల మోసము. 5 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము, కాని దండుగలు, ఖేదము, హాని, ఇనుమడించిన భీతి, దరిద్రదశ, చిత్తచాంచల్యము సంప్రాప్తమవుతవి. 2, 3, 8, తేదీలు మంచివి. పుష్యమి-కించిద్ధనలాభము. 5 బంధుదర్శనము పుణ్యక్షేత్రాచరణ. ఆశ్లేష-యత్నీకృత కార్యాలవ్యయము. 6 ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము ధనప్రాప్తితో పారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది, ఆరోగ్యప్రదమైన కాలము. సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది. సంతోషం అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శుభప్రాప్తి యుండగలదు. కాని లోకుల చూపులో చులకనయగుట, సంతాపము, హాని సంప్రాప్తమవుతవి. 2,3,4,5 తేదీలు మంచివి. మఘ-ధనవిషయమై ప్రయత్నము. 2 ఇష్టమిత్రిగోష్ఠి ఘనకార్యప్రయత్నము. 6 బంధుదర్శనము సత్కథాశ్రవణము. పుబ్బ--మిత్రజననవళ కార్యానుకూల్యము. 2 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము. 7 ఇష్టమిత్రగోష్ఠి నిర్మలమనస్సు, ఉత్తర-ఆకస్మిక రాజసన్మానము, 8 ఇష్టమిత్రిగోష్ఠి సాహస కార్యాచరణము, 7 బంధుదర్శనము జ్యోతిషవిద్యా ప్రసంగము. ఇష్టమిత్రిగోష్ఠి కేళీ విలాసము.

కన్య:

ఉత్తర, 2, 3, 4 పాదములు, హస్త, చిత్త, 1, 2 పాదములు.

ఈవారము వష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము, అదృష్టము కలసి ఎమ్రంది. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. సంపద ఎడతెగకుండా ఉంటుంది. కాని విడువని వ్యయము, పీడ, క్లేశము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 2, 8 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచి వే. హస్త-యత్నీకృత కార్యసాధనము, 8 బంధుదర్శనము ధనలాభము. 7 బంధుదర్శనము వర్తకజన స్నేహము. 8 ఇష్టమిత్రిగోష్ఠి కేళీ లోలత్వము. చిత్త-నూతన కార్యనిర్మాణము, 4 ఇష్టమిత్రిగోష్ఠి ఉత్సాహము 8 బంధుదర్శనము, సంగీత సరసల్లాపములు. ఇష్టమిత్రిగోష్ఠి స్త్రీ సౌఖ్యము.

తులా:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలం, లాభము ఎడతెగకుండా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని అనారోగ్యము వెన్నంటి యుంటుంది. హాని ధనహాని, విరోధము, భీతిసంప్రాప్తమవుతవి. 6, 7, 8 తేదీలు మంచివి. స్వాతి-వ్యవహార కార్యాలోచనము. 4 బంధుదర్శనము అధికవ్యయము, 8 బంధుదర్శనము ధనలాభము, విశాఖ-అకారణ శత్రుత్వము. 5 ఇష్టమిత్రిగోష్ఠి కలసివచ్చినపని చెడుట.

వృశ్చికము;

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సుఖప్రదమైనకాలము. ఇశ్వర్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఎడతెగకుండాఉంటుంది. కాని నిర్బంధ పరిస్థితి, సంతాపము, స్థానచలనము, ద్విగుణీకృత వ్యయము సంప్రాప్తమవుతవి, 2, 8 తేదీలు మంచివి. అనూరాధ-చిత్రవస్తు లాభము 5 బంధుదర్శనము శరీరశ్రమ, జ్యేష్ఠ-రాజకీయ వ్యవహారభీతి. 6 ఇష్టమిత్రిగోష్ఠి ఇతరుల వలన శ్రమ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలము. కాని అపరాధము, ఆపద, అనారోగ్యము, హాని, భీతి, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి, 3, 4, 5 తేదీలు మంచివి. మూల-రాజకీయ వ్యవహారాటంకము 2 ఇష్టమిత్రిగోష్ఠి ధనవ్యయము. 6 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. పూర్వాషాఢ, రాజకీయ వ్యవహార జయము. 8 బంధుదర్శనము ధననిష్కర్చి. 7 ఇష్టమిత్రిగోష్ఠి అన్యాభోగము, ఉత్తరాషాఢ-రాజకీయ వ్యవహార జయము. 8 ఇష్టమిత్రిగోష్ఠి కార్యాటంకము, 7 బంధుదర్శనము క్రయ విక్రయ నైపుణ్యము. ఇష్టమిత్రిగోష్ఠి శుభవార్తలనువినుట.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4, పాదములు, శ్రవణం, ధనిష 1, 2 పాదము.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని ఆపద, ద్విగుణీకృత భీతి, కలహము, అవమానము సంప్రాప్తమవుతవి, 6, 7 తేదీలు మంచివి. శ్రవణం-మిత్రజన సహాయము. 8 బంధుదర్శనము సుఖభోజనము. 7 బంధుదర్శనము ధనలాభము. 8 ఇష్టమిత్రగోష్ఠి, సంచారము. ధనిష్ఠ-సంగీత సాహిత్య సరసల్లాపముల యందు ఆసక్తి. 4 ఇష్టమిత్రిగోష్ఠి శుచియైన వస్త్రధారణ. 8 బంధుదర్శనము మతిమరపు ఇష్టమిత్రగోష్ఠి లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. స్త్రీలాభము సమకూరుతుంది. శత్రువులు నశించిపోతారు. కాని శోకము, త్రిప్పట, క్లేశము సంప్రాప్తమవుతవి. 8 వ తేదీ మంచిది. శతభిషం-ప్రయత్నముతో కార్యసాధనము. 4 బంధుదర్శనము అమితాహార భక్షణము. 8 బంధుదర్శనము, ధనలాభము. పూర్వాభాద్ర-ఆకస్మిక ధ్యానవయము, 5 ఇష్టమిత్రిగోష్ఠి చిత్రిత వస్తుసందర్శనము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర, రేవతి,

ఈవారం ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైనకాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని దరిద్రదశ దుఃఖము. కార్యవిఘ్నములు, హాని, భీతి, వైకల్యము సంప్రాప్తమవుతవి. ఉత్తరాభాద్ర-ఆత్మబంధువైషమ్యము 5 బంధుదర్శనము సాధుజన సందర్శనము. రేవతి-పాణిమిత్ర వైషమ్యము, 6 ఇష్టమిత్రగోష్ఠి మంద వ్యవహారములు.





క్యూబాలో రష్యాక్షిపణి స్థావరాలున్నట్లు ఐక్యరాజ్యసమితిలో అమెరికా వాదించినప్పుడు ఫొటోలు, ఛార్టులు, మ్యాపులద్వారా అమెరికా తనవాదనను బలపరచుకొన్నది. ఆసందర్భంలో (పైచిత్రం) అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ ఫొటోలు, మ్యాపులను సమితిలో ప్రదర్శించి వివరించిన దృశ్యం. దిగున (ఎడమ) రష్యా ప్రతినిధి లెవేన్ జోరిన్, (కుడి) అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్‌లు.

"మహాకవిగురజాడ శతజయంత్యుత్సవ సభ"

హైదరాబాద్, డిసెం 2

కేంద్ర ఎకైఎజు కలక్టరేటు కార్యాలయావరణలో సాహితీసమితి ఆధ్వర్యమున "మహాకవి గురజాడ" శత జయంత్యుత్సవ సభ నవంబరు నెల 27వ తేదీన అతివైభవంగా జరిగింది. నాటి సమావేశానికి శ్రీ ఆర్. సి. మెహ్రా కలెక్టర్‌గా రక్ష్యతత వహించారు.

శ్రీ రాఘవరావు ప్రార్థనతో సభ ప్రారంభమైంది. శ్రీ బి. నారాయణ ఆహ్వాన సమితి అధ్యక్షులు సభికులకు స్వాగతం పలికారు. పిమ్మట శ్రీదాశరథిగారు తమ గంభీరోపన్యాసంలో గురజాడకు జోహార్లర్పిస్తూ ఆంధ్రజాతికే శాశ్వత యావత్ ప్రపంచానికి మేల్కొలుపు పాడిన మహావ్యక్తి గురజాడఅని. ఆయన కవిత్వం తొట్లకొలది హృదయాల్లో ఒక నూతన సంచలనాన్ని కలిగించిందనీ ఆయన రచనలను చదివి ఆచరణలో పెట్టినప్పుడే ఆ మహాకవికి న్యాయం జేకూర్చిన వాళ్ళ మవుతామని చెప్పారు.

తరువాత మహిళాకళాశాల ప్రిన్సిపాల్ డా॥ శ్రీదేవి ప్రసంగిస్తూ స్త్రీ జనోద్ధరణకు గురజాడ సంఘంలో ఒక నూతన విప్లవాన్ని ప్రారంభించాడనీ, ఆయన తనగేయ కావ్యాల్లో అనాటి స్త్రీలదీనావస్థనుఅతి చక్కగా పాఠకుడి హృదయానికి హత్తుకొనేలా చిత్రించారనీ అందుకు వారు వ్రాసిన "పుత్తడి బొమ్మ- పూర్ణమ్మ" గేయ కథానిక ఒక మచ్చుతునక అని పేర్కొన్నారు. ఆయనది శాశ్వతమైన కవిత్వమని, ఆయన ఏమతానికి చెందడనీ, ఆయనది అంతరాతీయ మతమనీ తెలియజేశారు. జాతీయ గీతాన్నిటికన్న గురజాడ వారి "దేశభక్తి" గేయం అత్యంత ప్రజాదరణ పొందిన దని తెలిపారు.

ఈ సందర్భంలో సాహితీ సమితి 6వ వార్షిక సంచిక శ్రీ మెహ్రోగారు ఆవిష్కరించి, సాహితీ సమితి చేస్తున్న కార్యక్రమాలను శ్లాఘించారు. శ్రీ అంజనేయులు సమావేశానికి హాజరైన సభ్యులకు, అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ రాజేశ్వర్ రావు అండ్ పార్టీ వారి పాటకచేరితో సమావేశం ముగిసింది.

చైనా కోరుతున్న శాంతి యేమిటి?

శాంతి ప్రియులెవరూ కదనరంగాన్ని గురించి కలలుకంటూ కూర్చోరు. శాంతికోసం పాకులాడే వారెవరూ కూడా ఎదుటివారి మీదికి తుపాకి గురిపెట్టరు. వ్యక్తుల విషయంలోనే కాదు, వేర్వేరు దేశాలకి కూడా ఈసూత్రం వర్తిస్తుంది, కాని, చైనా విషయంలో ఈసూత్రం వర్తిస్తుందా అని!

మావ్ సేటుంగ్ నోటినుంచి వెలువడే మాటలన్నా ఆయన కలంనించి కాగితం మీదికి ఎక్కే వాక్యాలన్నా పెకింగ్‌లో అధికారం చెలాయిస్తున్న ముఠాకి వేదవాక్యం. అలాంటి మావ్ ఒకప్పుడు ఏమనిరాశాడో ఎరుగుదురా "రాజకీయాలను ఇతర విధాల తోసాగించడమే యుద్ధం అంటే" అది "యుద్ధం" అంటే శిరోవాక్యిన నిర్వచనం. ఒంటోసందర్భంలో ఏమన్నాడో వినండి. "తుపాకిపారు చేస్తేనే రాజకీయ అధికారం పెరుగుతుంది. మన దగ్గరే కనుక చాలినన్ని తుపాకులు ఉంటే విద్యావిధానాన్ని రూపొందించగలం, సంస్కృతినే సృష్టించగలం, సాముదాయక ఉద్యమాలను పురికొల్పగలం, అన్నాడు మావ్. యెన్నాన్ అనేచోట తనపార్టీ బలాన్ని గురించి చెబుతూ "ఇదంతా అదిగో ఆతుపాకి పాయంతో సాధించిందే" అన్నాడు కూడా.

శాంతి కూడా తుపాకులద్వారానే సాధ్యపడుతుందని పెకింగ్ ప్రభువుల నమ్మకం, అందుకే తమదేశంలో శాంతి అని చెప్పుకుంటున్న శ్మశాన శాంతిని సాధించేందుకు తుపాకులని ఉపయోగించారు పాపం. అంతటితో ఆగక ఆశాంతినే మిగతా ప్రపంచానికికూడా చుట్టబెడదామని చూస్తున్నారు.

తమవంటి శాంతి ప్రియులు ప్రపంచంలో నభూతో నభవిష్యతి అనినగారావాయించుకోవడంఅంటే చైనా నాయకులకి విసుగేలేదు. ఈశాంతి ఎలాంటిదిఅంటారా-"చైనామార్కు" శాంతి, శాంతికీ, యుద్ధానికీ అట్టే వ్యత్యాసంగానీ వైరుధ్యంగానీ ఉన్నట్టు తోచదు వారి దృష్టి ప్రకారం. సమస్త అయుధాలతో సమాయత్త పరిచిన సైనిక మూకలు వారి మాటల్లో చెప్పాలంటే "శాంతి దళాలు" యుద్ధ నౌకలను శాంతినావలు అనే ముద్దుపేర్లు పెట్టుకుని పిలుచుకుంటారు. చిన్నపిల్లలు ఆడుకునే బొమ్మలదుకాణాలకు పోయినా అక్కడ బొమ్మటాంకులమీదా బొమ్మ విమానాల మీదా "శాంతి," "శాంతి" అనే రాసి ఉంటుంది. మనస్సులో కలిగేభావాలు వేటి చైనా మాటలరూపంలో వ్యక్తం చేసే వారికి చైనా వారి ఈపదజాలం అయోమయంగా తోచకమానదు. మనలో చాలామందికి ఇది నిజంగా అయోమయమే.

1950లో టిబెట్‌ను చైనావిమోచనం కలిగించబోతున్నదనీ, అందుకుగాను చైనా బలాలు పెద్దయెత్తున "లాసా" మీదికి వెళుతున్నాయనీ విన్నాం. టిబెట్ అప్పటికే చైనాలో అంతర్భాగంగా ఉంది కనక ఈ విమోచనం ఏమిటి, ఎవరికి ఎవరి బారినించి ఈవిమోచనం అని ఆశ్చర్యపడ్డాము. ఏముంది ఆశ్చర్యానికి? చైనా బలాలు ప్రజావిమోచన దళంగా వెళ్ళాయన్న మాట. చైనా సైన్యాన్ని ప్రజావిమోచన సైన్యం అని పిలుచుకుంటారులెండి ఎంతో ముద్దుగా. నిష్కారణంగా ముందుగానే బాగా అనుకుని సిద్ధపడి ఈచైనా విమోచన దళం మనదేశం మీదికి విరుచుకుపడ్డది. కనుక ఇప్పుడు మనకి బాగా తెలుసు. "విమోచనం" అని వారనే మాటకు అంతరార్థం ఏమిటో, మనకే కాదు. మిగతా ఆసియా వాసులు యావన్మందికీ తెలుసు. పెకింగ్ పెద్దలు "విమోచనం" అని అన్నారంటే నిజానికి అదిఇతరులను బానిసలను చేయడం అన్నమాటే.

1949లో "చైనాలోవిప్లవం-చైనా కమ్యూనిస్టుపార్టీ" అన్న శీర్షికతో మావ్ సేటుంగ్ రాసినవ్యాసంగుర్తుకు వస్తుంది ఇది తలుచుకుంటే. ఒక అమోఘమయిన సిద్ధాంతాన్ని సృష్టించి పొందుపరిచాడు ఆయన ఆ వ్యాసంలో. కొరియా, బర్మా, భూటాన్, నేపాల్ మొదలైన ఎన్నో ప్రాంతాలను చైనావారి దగ్గరినించి సామ్రాజ్య వాదులెవరో వాస్తగతం చేసుకున్నారట. ఈయా ప్రదేశాలను తిరిగి రాబట్టుకోవటం చైనావారి జాతీయ వరమోద్దేశంట, చైనా ఎందుకుగాను బలప్రయోగానికీ, అధికార విస్తరణకి పూనుకుంటున్నదీ దీనినిబట్టే తెలుసుకోవచ్చు.

కమ్యూనిస్టులు కాక మిగతా జాతీయ వాదులయినవారి వాయకత్వాన స్వాతంత్ర్యం గడించిన ఏ దేశమూ కూడా నిజంగా స్వతంత్ర దేశమయినట్టు పెకింగ్ వారనమ్మరు. అలాంటిదేశాలన్నీ సామ్రాజ్యవాదుల తలోనాతులే వారి దృష్టిలో. ఒకప్పుడు మిత్రదేశమని చెప్పుకున్న భారతదేశం ఈనాడు వారికంటికి సామ్రాజ్యవాదానికి "అంటింత"అయి కూర్చుంది. అదిపెకింగ్ ధోరణి. చారిడొంకా అంటూ ఉంటేగా దానికి. 1960లో ఇండోనీషియాతో ఏదో ఒక చిన్న తగాయిదా వచ్చినప్పుడు ఆ దేశాన్ని పట్టుకుని అమెరికా, జపాన్‌లగుత్తదారీ సామ్రాజ్య వాదులతో కుమ్మక్కు అయింది ఇండోనీషియాఅని కుమ్మెత్తి పోయడానికి వెనుదీయలేదు పెకింగ్ పెద్దలు.

ఒక్క సంగతి సుస్పష్టం. చైనా వారు కోరేది శాంతిని కాదు. కనీసం మనకి తెలిసిన శాంతి కాదు. వారికి కావలసింది ఇంకోరకం శాంతి- చైనా మార్కు శాంతి- తుపాకులు ప్రయోగించగా వచ్చేశాంతి- శ్మశానశాంతి.

(ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం వార్తా విభాగం సౌజన్యంతో)

మధ్య యూరపులో 'గంగా, స్నానం

గుండెజబ్బు, వాతపు నొప్పులకు 'దివ్యకూపం' స్నానచికిత్స

(బెర్ స్టటు డబల్ యు, పెసిగు)

జాట్ పిర్మాంట్‌లో ఉన్నఆరోగ్య జలాల్ని గూర్చి ప్రఖ్యాత జర్మన్ కవి గతే, ఇంగ్లండ్ రాజకీయవేత్త విలియం పిట్ ఉగ్గడించారు. ఈసుందర దృశ్యాన్ని మేడమ్ డస్టాల్, గ్రైడమొపాసా పదమూడవ ఆల్ఫాన్స్ రాజు, హోల్స్టన్ స్టూఆర్ట్‌వ్ చేంబర్లిన్ గూర్చి మెచ్చుకుని వారి రచనలలోముచ్చటించారు. గత శతాబ్దంలోనూ, ఈ శతాబ్దం మొదట్లోను జాట్ పిర్మాంట్ అంటే జర్మన్ సంపన్న కుటుంబాల ఆట విడుపు స్థలంగా చలామణి అయింది. అనేక మంది రాజులు, ఈ రాజులు, ప్రసిద్ధ కవులు. వాగ్గేయకారులు తరచు ఈ ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి కొన్ని రోజులు సరదాగా గడిపి పోతూ, ఉండేవారు.

"ఈ దివ్యకూపం" రెండు వేల ఏళ్ళ నుండి ప్రసిద్ధిని గాంచింది. ఖనిజ జలాలు, ఈ బుగ్గబావుల చరిత్ర ముత్పత్తైనది. నేటికిని ప్రపంచం నలుదిశలనుండి లక్షల కొద్దీ యాత్రికుల్ని ఆకర్షిస్తూనే వుంది. సంఖ్య నానాటికిని పెరుగుతూనే ఉంది. జపాన్, సిలోన్, పాకిస్తాన్, ఇండియా దేశాలనుండి వచ్చే జనం దూరమని వెనకంజ వేయరు. జాట్ పిర్మాంట్ జలాలు వాటి రోగ నివారణ ప్రత్యేకత ఆకర్షిస్తూనే యుంటాయి.

ఇక జాట్ పిర్మాండ్ట్ పోవడమంటే, వినోద యాత్రి కాదు. ఆరోగ్య యాత్ర. వచ్చే పోయేయాత్రికులకు సదుపాయాల్ని ఒనగూర్చడానికిగాను ప్రత్యేక సౌకర్యాలు ఆయా ఆస్పత్రి కేంద్రాల్లోనే చేయబడ్డాయి. చికిత్సా కేంద్రాల సంఖ్య మాత్రం విపరీతంగా పెరిగి పోయింది. అయినా "ఆస్పత్రి నగరం"లో కనిపించక ప్రకృతి దృశ్యాలతో అలరారుచున్నది. ఇచ్చటి ప్రకృతి దృశ్యాలు ప్రఖ్యాత వాస్తుశిల్పి ఫ్లిట్ ముస్కామన్నవలందు కున్నవి.

జాట్ పిర్మాంట్‌లోని ఆరోగ్య జలాల్లో ఇనుప సంబంధమైన ధాతువులు కలిసి ఉన్నాయి. కార్బనిక్ యామ్లము ఎక్కువగా ఉండుటచే పొండు రోగ నివారణకు ఎక్కువగా ఉపయోగపడుచున్నాయి రక్తసంబంధ వ్యాధులు, గుండె జబ్బులు కూడ నివారణ మవుతున్నాయి. స్త్రీలకు సంభవించు వ్యాధులు, కీళ్ళ వాతపు నొప్పులు కూడ తగ్గుచున్నాయి గత శతాబ్దంలోమరమ్మతులుచేస్తూఉండగా పురావస్తు నిధులు బయట పడ్డాయి. వీటిని బట్టి ఈ జలాల రోగ నివారణ యోగ్యత చిరకాలంనుండి వస్తున్నదని అంచనా వేసేరు.

ప్రపంచ వ్యాప్తమైన క్యాలండర్

గడియారాల నిర్మాతపీస్‌లాంగ్ తాను నిర్మించిన "జ్యోతిర్గుటిని" ప్రదర్శించారు. దీనిని నిర్మించడానికి మూడు వేల ఐదు వందల గంటలు పట్టింది. దీనిని ఎత్తు మూడడుగులు. కాలానికి సంబంధించిన వివరాలు తెలుసుకునే నలభై మూడు సాధనాలు కూడ ఇందులో పొందు పరచబడ్డాయి మధ్య యూరపు ప్రమాణ కాలం మొదలు సూర్య చంద్రుల రాశి వరకును గల అనేక సమయాలు ఈ గడియారం వివరిస్తుంది. ఐక్యరాజ్యసమితి పూనుకున్న "ప్రపంచక్యాలండరు"ను కూడ శ్రీ లాంగ్ దృష్టిలో ఉంచుకున్నారు. ఇది విద్యుత్సహాయంతో పని చేస్తుంది. కిర్. శ. రెండు వేల ఒకవందలో కాలండరు కాలచక్రాన్ని ఇందులో ఉంది.

మిన్నంటే టెలివిజన్ గోపురం

యూరపులో పొడవైన నిర్మాణాల్లో రెండవది వచ్చే ఏడాదిలో నిర్మిస్తారు. కాస్తు శిల్పులు, ఇంజనీర్లు తర్జన. భర్జనలు పడి హేంబర్గు "జైంటు" రూపు రేఖలు తీర్చి దిద్దేరు. దీని ఎత్తు తొమ్మిది వందల అడుగులు. ఆకాశకాలు ఇంకా ఎత్తున ఉంటాయి. పునాదులు వేయడానికి రెండువందల అడుగులలోతున ఎటువంటి మన్ను ఉందో పరిశీలించాలి. ఫ్రాన్స్‌లో ఉన్న ఎయిర్ ఫెల్ గోపురం ఎత్తు తొమ్మిదివందల ఎనభై ఐదు అడుగులు. దాని తర్వాత ఇదే పెద్దది. ఇది శాంక్రీటులో గొట్టం వలె నిర్మింప బడుతుంది.

అయితే విమాన మార్గాలకు హేంబర్గు గోపురం అడ్డురావచ్చు. దానికి పరిష్కార మార్గం కనిపెట్టేరు. అరువందల అడుగుల పైనున్న భాగం గంటకు ఒక చుట్టు తిరుగు ఏర్పాటు చేసేరు.

పొగాకులో కేన్సరు కారకం నిర్మూలన

డాక్టరు విండింగ్ ప్రసిద్ధ జర్మన్ పుట్టకురుపు పరిశోధకుడు. అనేకపరిశోధనలు చేసి కేన్సర్ వ్యాధి కారకం "బెంజి పైరిన్" అని ఆయన కనిపెట్టేరు. బెంజి పైరిన్ పొగాకులలో ఉండే రసాయనిక పదార్థం. దీనిని పొగాకు నుండి తీసి వేస్తే పుట్టకురుపు రాదు అని ఆయన అభిప్రాయం.

(యు. పి. యస్)

(8 వ పేజి తరువాయి)

లన్నియు ప్రేమచేతనే బంధింపబడియున్నవి. ఎడారిలోని ఇసుకరేణువులన్నియు ప్రేమనిబద్ధములు. వేయేల ప్రతిఅణువును ఒకదాని నొకటి ప్రేమచేతనే కూర్చబడియున్నది, మానవుని అవయవములలో నఖశిఖపర్యంతము సర్వత్ర నిండియున్నది ప్రేమ బలమే, పంచభూతములు ప్రేమబద్ధము లగుటచేతనే ఒకదాని నొకటి బరిమార్పక క్రమబద్ధముగ పని చేయుచున్నవి. ప్రేమపాశము లేకున్న క్షణములో భూమిని నీరు ముంచివేయ గలదు. తల్లి తనబిడ్డలను ప్రేమచేతనే సాకుచున్నది. కుటుంబ పోషణ నిర్వహణలు ప్రేమచేతనే జరుగుచున్నవి. ఎల్లసంబంధములును ప్రేమచేతనే. వాస్తవమునకు రాగద్వేషములున్న ప్రేమయే. వస్తు బొక్కటియే కాని ప్రకటిత రూపములు మాత్రము రెండు, ఒకదానిలో నాకర్షణ కలదు రెండవదానిలో వికర్షణ. కామము ప్రేమయొక్క నికృష్ట. అపరిశుద్ధ స్వరూపము. ఆనందపీట ప్రేమకు పరాకాష్ఠ. ఆనందమే బ్రహ్మమని ఉపనిషత్తు చెప్పుచున్నది. "ఆనందోబ్రహ్మ" కామప్రేమ లందలి సూక్ష్మ విభేదమును ప్రస్ఫుట మొనరించుటకే "పెద్దన" మను చరిత్రలో వరూధిని ప్రవరాఖ్యుల పాత్రలను కల్పించి వారి వాగ్వివాదము పతివైపుణ్యముతో జిత్రించి చమత్కరించి నిజముగా కవులందరి మిన్నయనదగు పెద్దన్నవలె పాఠపోషణ కావించినాడు. వరూధిని కామము. ప్రవరాఖ్యుడు ప్రేమ వీరిరువురి సంవాదమే మను చరిత్ర యందలి ముఖ్య ఘట్టము.

కామములో వాంఛా పరిపూరి స్వార్థముచేత యుండును. అపరిపక్వ బుద్ధి ఇంద్రియముల గొంపోయి కామమునకు బానిసని గావించును. తన మనమున కనుకూలమైన వస్తువునను భంపవలెనను కోర్కెతో, ప్రేమించుచు. ప్రేమరాగము కామము కాదు. రాగములో స్వార్థము విజృంభించును. ప్రేమాగ్నిలో స్వార్థమాహుతియై పోవును. సమస్తమునకు వశమై యుండవలెనని స్వార్థపరుడు కోరును. తన సర్వస్వము నర్పించుటకు ప్రేమానిత్యుడు సంసిద్ధుడగును. ఆత్మార్పణమను నొరవురా యిమిడనే ప్రేమ కాంచనము పరీక్షింపదగును. వినయము, విశ్వాసము, కృతజ్ఞత, స్నేహము, గౌరవము ఇట్టిభావముల కన్న "ప్రేమ" అతినిర్మలము, అతి నిస్స్వార్థము, అతివిశాలము. ఆత్మాకర్షణియము అతిమోహనమై విలసిల్లుచున్నది. అఖిలప్రాణులను తనవలె చూచుకొనుటయే "ఆత్మప్రేమ" లక్షణము. ప్రేమయే యింద్రియములను నియమించును గాని యింద్రియములు ప్రేమను లొంగదీయ జాలవు. ఇంద్రియ నిగ్రహము కలవాడే మానసిక ప్రవృత్తుల నరికట్టి, ఇంద్రియముల నిరోధించి, నివృత్తి మార్గమునను సరించి ప్రేమ సామ్రాజ్యముమ చూరగొనగలడు. మనస్సు నివృత్తిని చెందినపుడే నిజమైన ప్రేమ యుప్పతిల్లగలదు. ఇట్టినిరుపమాన ప్రేమతత్త్వము దురవగాహము. కాముకులకు దుర్గాహ్యము. దుస్సాధము కావుననే ప్రేమ రసపాన మతిదుర్లభమనియు, అతిహేయతకుడగు గీతకానివంటి దనెడు భావమును కలిగుదానుగా రొకటి రెండు దోహాలలో నిట్లు వ్యక్తీకరించియున్నారు.

గీ. విమలరామ రసాయన ప్రేమ కురసము- మనుజుల గోలుమధురాతి మధురమగును కాని దురధ మయ్యగొనగ వలయు. గీ. శిరము దక్షిణగ నొసంగు శేషుడెవడొ -ప్రేమ తరకము గోలుబో బిట్టిపిర లుబ్ధ డొసగ శీర్షంబు లొభకతన- ప్రేమ కామంబు గైకొనలేడు జగతి. ప్రేమ మార్గము కష్టసహిష్ణుతతో గూడి నట్టిది. ఇందు కష్టపరంపరల నెడు కొన వలసివచ్చినను తుదక మృతత్వ ప్రాప్తి కల్గుట తథ్యము.

ఏ మనాలి?

ఒంటి కాలిమీద నిలచి
మింటివైపు దృష్టినిలిపి
తదేకధ్యానం నటించే
తపసులు రక్కసులైతే.
—"లొంగజపం" అనగలం!

మేకవన్నె పులి సామ్యం గో
ముఖవ్యాఘ్రపు సామ్యం
అందరమూ ఎరిగినదే
అంతగ ఆశ్చర్యపడము.
—"లోకరీతి" అనగలం!

బుద్ధిం శరణంగచ్ఛామి యన్న
బుద్ధదేవు ననుసరించు
"హావురాల" మన్నవారు
"పంచశీల"ధ్యేయమ్మని,
—"దేగ"లైన ఏమనాలి?

నిఖిల దేశ చర్చావేదికపై ఈ
నినువు కూడ పీఠం ఇప్పించాలని
మిత్రుల కూడా కష్టంకలిగించి
మైత్రీహస్తం చాచిన-శరిస్తే,
—ఈజాతిని ఏమనాలి?

భర్తృహరి సుభాషించినట్టు
మొత్తం మూడే వర్గాలు కానట్టు
అధమ మానవ వర్గానికంటె
ఆరో చతుష్పాదవర్గం ఉంటే.
—అదే "చైనా" దనాలి!

—శ్రీహరిరావు

బాలునిపై అత్యాచారం

బందరులో

మహారాష్ట్రలో మద్యనిషేధం

రద్దుకై ప్రతిపాదించిన తీర్మానం తోసివేత

బొంబాయి, డిసెం 1

మహారాష్ట్రలో మద్యనిషేధాన్ని రద్దు చేయాలన్న ప్రతిపక్ష సభ్యుల తీర్మానము మహారాష్ట్ర శాసనసభలో 148 ఓట్లు వ్యతిరేకముగా 18 ఓట్లు అనుకూలముగా వీగి పోయింది. మహారాష్ట్రలో ఆర్థికముగా వెనుకబడిన కుటుంబాల పిల్లల తల్లుల పేరవచ్చిన అభ్యర్థనను మద్యనిషేధ మంత్రి ఎస్. ఎ. కాదర్ ప్రస్తావిస్తూ మద్యనిషేధం వల్ల పేద ప్రజలు లాభపడుతున్నారని అందువల్ల తువిధానాన్ని మార్చుకొన వలసిన అవసరము లేదని ప్రభుత్వ అభిప్రాయమని తెలిపారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందము నుయోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించటానికి ఇచ్చను, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 9 గం॥ నుంచి 1 వరకు
సా॥ 5 గం॥ నుంచి 9 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
Estd. 1947
నాంపల్లి చమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

గొప్ప వేలం అమ్మకం

ఆబిడ్ రోడ్‌లోని సార్టింగ్ పోస్టాఫీసు యొక్క పడగొట్టబడిన భవనపు నిర్మాణపు వస్తువులను

నేడు ఉ॥ 10-0 లకు వేలంలో అమ్మబడును.

పెద్ద మొత్తములో గల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, పెద్ద ఐరన్ దూలములు, గర్డర్లు, ఛానల్ తలుపుగేట్లు, ట్రస్సీలు, మంగుళూరు కవేలీలు, పాబాద్ రాళ్ళు మరియు ఇతర నిర్మాణపు వస్తువులు గలవు.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 5111.

"ఆధునిక చికిత్స"

వైద్యులే కాక, యితరులు కూడా చదివి అర్థంచేసుకొనగలమంత్రైలిలో 3 భాగములుగా వ్రాయబడినది. ప్రతి వైద్యుడు, వైద్యవిద్యార్థి చదువవల్సినది. ఆయుర్వేద, ఆలోపతి, సిద్ధాంతముల చికిత్స, నిదాన, విధానములు గలవు. గ్రామ వైద్యులకు పెన్నిధి.

మొదటి భాగం రూ. 5, రెండవ భాగం రూ. 6, మూడవ భాగం రూ. 10. పోస్టేజీ అదనం.

ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ — 2



సర్దార్ పటేల్ విగ్రహానికి శేటాయించిన స్థలం

మార్పుచేయబడదని నగర కార్పొరేషన్ కమిషనర్ ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 1

సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం ప్రతిష్ఠించుటకయి నిర్దేశించిన స్థలాన్ని మార్చుచేసే ప్రతిపాదన ఏమీ లేదని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ యం. లోకనాథం నిన్న తెలిపారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం ప్రతిష్ఠించాలని కార్పొరేషన్ సభ్యులు కండ్లకితము ఒకతీర్మానం చేశారని అనేక కారణాలవల్ల తీర్మానాన్ని బలపరచుట ఆలస్యము జరిగిందన్నారు. యిప్పుడు సర్దార్ జీ విగ్రహం నెలకొల్పే కార్యక్రమం అమలుకు తీసుకొనబడిందని యీ విషయములో యెలాంటి ఆటంకమూ వుండలేదని కార్పొరేషన్ కమిషనర్ నిన్నటి సమావేశములో కొందరు కార్పొరేటర్ లడిగిన ప్రశ్నకు ఇచ్చిన జవాబులో పేర్కొన్నారు.

జమృద్ బజార్ సమీపములోని కార్పొరేషన్ వర్క్ షాపులో కొందరు ఉద్యోగులచే కొన్నివస్తువులు అపహరించబడ్డట్లు ఒక రిపోర్టు చేరిందని దొంగతనానికి పాల్పడ్డ నిందితులను కొందరు కార్పొరేటర్లు చోరి వస్తువు తతోసహా పట్టుకొన్నట్లు తాము విన్నామని నిందితులపై తగుచర్యలు తీసుకోబడతాయని ఆయన చెప్పారు.

కార్పొరేటర్లు శ్రీయుతులు రామారావు డోకే దేవేంద్రపురి గోస్వామి సత్యనారాయణ శాస్త్రి తదితరులు కార్పొరేషన్‌కు చెందిన సామగ్రి చోరీగురించి మాట్లాడారు. కార్పొరేషన్ కార్యాలయంలో అపహరించబడ్డ టైపురైటర్ల విషయాన్ని నిరాజుద్దీన్ ప్రస్తావించారు. సమావేశంలో మామూలు కార్యక్రమం ముగిసిన తర్వాత రాష్ట్రపురాతత్వశాఖ మాజీ డైరెక్టర్ పద్మభూషణ గులాంయజ్దాని, అక్బార్ యిన్సుపెక్టర్ వజీద్ అలీల మృతికి సంతాప తీర్మానాలు చేయబడ్డాయి.

జర్మనీయులందరికీ స్వేచ్ఛ

జర్మన్ ప్రజల ముఖ్యోద్దేశమని డా॥ లూబ్కే

కలకత్తా, డిసెం 1

జర్మనీయులందరు స్వతంత్రముగా జీవించుటకు వీలుగా శాంతిని స్థాపించుటే జర్మనీ ప్రజల ముఖ్యఉద్దేశమని జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ డా॥ హెన్‌రిచ్ లూబ్కే నిన్న ఇచట అన్నారు.

కలకత్తా పురపాలక సంఘముచేసిన సన్మానానికి డా॥ లూబ్కే సమాధానమిస్తూ చైనాకు వ్యతిరేకంగా భారతదేశం స్వీయరక్షణార్థం తీసుకున్న చర్యను జర్మను అన్ని దేశాలకన్నా బాగా అర్థం చేసుకోగలిగిందన్నారు.

"ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరము జర్మనీ బలవంతముగా విభజింపబడింది. మా దేశములోని ఒక భాగములో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కమ్యూనిస్టు ప్రభుత్వంస్థాపింపబడింది. 1.7 కోట్ల ప్రజలు బానిసత్వంలో మన్నారు. వీరంతా స్వేచ్ఛాజీవితాన్ని కాంక్షిస్తున్నారు. కాని కమ్యూనిస్టు అధికారులు వారి కనీస హక్కులు కూడ వారికి లేకుండా పాలనసాగిస్తున్నారు" అని డా॥ లూబ్కే తెలిపారు

గవర్నర్ కుమారిపద్మజానాయుడు యిచ్చిన విందు సందర్భంలో డా॥ లూబ్కే మాట్లాడుచూ చైనాను వ్యతిరేకించుటలో తమదేశం భారతదేశానికండగా యుందని పునరుద్ఘాటించారు.

భారత్‌కు నేపాలీ పత్రికల పూర్తిమద్దతు

న్యూఢిల్లీ, డిసెం 1

చైనా దురాక్రమణకు సంబంధించి భారత ప్రభుత్వ విధానానికి "డైనిక్ నేపాల్", "కాత్మండూ డైలీనేపాలీ" అనే రెండు నేపాలీ దినపత్రికలు పూర్తి మద్దతు ప్రకటించాయి.

"శాంతి అని-శాంతికోసం అన్నట్లు చైనా ఎంత పెద్దప్రచారం చేసినప్పటికీ శ్రీ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి ప్రధానమంత్రిగా ఉన్నంతకాలం భారతదేశశాంతి ప్రియత్వాన్ని గురించి ప్రపంచంలో ఎవరూ ఎంతమాత్రం అనుమానించడానికి అవకాశం ఉండదు. అందుకు కారణం అహింసావాది శాంతిప్రియుడు, శాంతిదూత అయిన నెహ్రూ పండితుని శాంతి ప్రియత్వంలో ప్రపంచప్రజలకు, ప్రపంచంలో గౌరవనీయులైన వ్యక్తులకు, రష్యా, అమెరికా దేశాలకు పూర్తి విశ్వాసం ఉండడమే, ఎంతగా శాంతిని సాధిస్తున్నప్పటికీ స్వాతంత్ర్యానికే ప్రమాదం ఏర్పడిన సమయంలో భారతదేశం యీ వివాదంలోకి తప్పనిసరిగా దిగవలసి వచ్చింది అని "డైనిక్ నేపాలు" పైవారి యుద్ధవిరమణ ప్రతిపాదనపై సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.

చైనా ప్రపంచాన్ని మోసగింపలేదు

ఈ పత్రిక భారత దేశానికి తన స్వాతంత్ర్యాన్ని, గౌరవాన్ని కాపాడుకోవడంతప్ప మరో ఉద్దేశం లేదని వ్రాస్తూ, భారతదేశానికి దురాక్రమణ బుద్ధిగనక ఉండిఉంటే భారత సైన్యాలే ముందు ఎదుకు తలపడలేక పొయ్యాయి?" అని సూటిగా ప్రశ్నించింది.

చైనావారి యుద్ధవిరమణ ప్రతిపాదనపై వ్యాఖ్యానిస్తూ ఆ పత్రిక జాగ్రత్తగా పరిశీలించిచూస్తే వారి పూర్వపు త్రైసూత్ర ప్రతిపాదనకు ప్రస్తుత ప్రతిపాదనకూ భేదమేమీలేదనీ, చైనా నిజంగానే శాంతిని కోరుతున్నదేమోఅని సాధారణ ప్రజలు భ్రమపడితే పడవచ్చునానీ, ప్రపంచప్రజల అభిప్రాయము మారదనీ, ప్రపంచములో జాగ్రత్త గల పెద్దలు ఈ ప్రతిపాదనలు మోసగించలేవని భావించింది.

భారత్‌కు ఆయుధ సహాయం

కాత్మండూ డైలీ నేపాలీ అనే మరో నేపాలీ దినపత్రిక చైనా దురాక్రమణను ఎదుర్కొడానికి భారతదేశం సైనిక సామగ్రులను సేకరించుకోవాలన్న నిర్ణయాన్ని పూర్తిగా బలపరిచింది. భారతదేశం ఆయుధాల సేకరణకుచేస్తున్న కృషి ఇటీవల స్వాతంత్ర్యం సంపాదించిన ఆసియా దేశాల సంక్షేమంకొరకు జరుగుతున్న కృషిగా పరిగణించాలని ఈ పత్రిక వ్రాసింది.

భారతదేశం ఎదుర్కొంటున్న తీవ్ర పరిణామాల మూలముగా అన్ని తటస్థదేశాలకు ఆకృత కలిగింది. ఈ దురాక్రమణ జరపడంలో చైనాకు అనేక ఉద్దేశాలున్నాయనీ, తటస్థ దేశాలపై పెద్ద దెబ్బకొట్టి వాటిని బలహీనపరచడం వాటిలో ఒకటనీ, ఈపరిస్థితులలో భారతదేశం తనతటస్థ విధానానికే అంటిపెట్టుకొనిఉండి స్వీయరక్షణకై చేస్తున్న కృషిమూలముగా శాంతిని కాంక్షిస్తున్న తటస్థ దేశాలకు బలం సమకూరుతుందనీ ఈ పత్రిక వ్రాసింది.

చాలా దేశాలు భారతదేశానికి మద్దతు ఇవ్వడం, చైనా దురాక్రమణను బహిరంగముగా పూర్తిగా ఖండించడం మూలముగా భారతదేశ శాంతిప్రియత్వం ప్రపంచానికి రుజువైందనీ, ఇందువల్లనే అనేక పెద్ద దేశాలు భారత్‌కు అన్నివిధాలా సహాయము చెయ్యడానికి సంసిద్ధత ప్రకటించాయనీ, ఈ పత్రిక వ్రాసింది.

సమితిప్రధాన కార్యదర్శిగ యుధాంట్ యెన్నిక

వేతనంలో సంవత్సరానికి 10 వేలడాలర్ల పెంపు

న్యూయార్క్, డిసెం 1

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిగా యుధాంట్ నిన్న యేకగ్రీవముగా యెన్నుకోబడ్డాడు. డాగ్ హామర్ షెల్డువిమానప్రమాదంలో మరణించిన తర్వాత తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా యెంపికయిన యుధాంట్ యిపుడు ప్రధాన కార్యదర్శిగా 5 యేండ్లపాటు బాధ్యతలను నిర్వహిస్తారు.

సమితి సర్వసభ్య సమావేశం ఎన్నుకొనుటకుముందు భద్రతా మండలి యీయన యెన్నికను యేకగ్రీవంగా సిఫార్సుచేసింది. యుధాంట్ యెన్నిక 1961 నవంబర్ నుండి అమల్లోకివస్తుంది 1966 నవంబర్ 3తో పదవీకాలము ముగుస్తుంది.

ప్రధాన కార్యదర్శి వేతనంలో సంవత్సరానికి పదివేల డాలర్లు [రూ. 47,600] పెంచబడాలని బడ్జెట్ కమిటీ సర్వప్రతినిధి సమావేశానికి సిఫార్సు చేసినది.

ముగ్గురు సాధువుల కథ

బాలలూ,

ఏదయినా విషయము యొక్క పూర్వాపరాలను, సంగతి సందర్భాలను తెలుసుకోకుండా మధ్యలో ఏదో ఒకమాటవిని దానినే సర్వముగా భావించి దానివెనకాలేపడి అనవసరముగా ఆందోళనపడడం, గొడవచేయడము యెంతమాత్రం తగదు. అలా చేసినట్లయితే తరువాత నిజానిజాలు తెలిసిపోవడం అప్పుడు తమ తొందరపాటుకు, అవివేకానికి చింతిల్లడం తప్పకుండా జరిగితీరుతుంది.

సంభాషణలమధ్యలో ఒకమాటవిని అనవసరంగా హడలెత్తిపోయి తమతో పాటు ఇతరులను హడలెత్తించి అసలు విషయం తెలిశాక చల్లగా చప్పుడిపోయి తమతొందరపాటుకు చింతిల్లిన సాధు సత్తముల కథను ఇప్పుడు మీకు చెప్తాను:

అనగాఅనగా ఒకఊరిలో ధర్మయ్య అనే వ్యక్తి ఉండేవాడు ఆయన సార్థక నామధేయుడు. దానధర్మాలలోఆయనతో సరితూగేవాడు ఆమండలంలోనే మరొకడులేడు.

ధర్మయ్య నిష్ఠగా ఒక నియమాన్ని పాటించేవాడు. ఆ దేవుని పేరు ఆయన ప్రతిరోజూ కనీసం ముగ్గురు సాధుసత్తములకు రకరకాల పిండివంటలతో, శాకపాకాలతో తన ఇంట ఘనముగా విందుచేసినాని తాను భోజనము చేసేవాడుకాడు. బహుకాలముగా ఆయన ఈ నియమాన్ని పాటిస్తూ వచ్చాడు.

ఒకనాడు ధర్మయ్యకు తనఆతిథ్యం స్వీకరించడానికి సాధువులెవ్వరూకాకార్లేదు. అపరాహ్ణం వరకూ ఊరు అంతా గాలించాడు. కాని ఫలితము శూన్యం. మార్గాంతరంలేక పంచదార పాకముతో చేసిన మూడు సాధువుల బొమ్మలను కొనుక్కొనివచ్చి వాటినే అతిథులుగా భావించి ఆవాటికనరిపెట్టుకోడానికి నిశ్చయించాడు, ఆ ప్రకారమే ఇంటికి తిరిగి వస్తూ బజారులో మూడు సాధువుల బొమ్మలను కొనుక్కొని వచ్చాడు. ఆ మూడు బొమ్మలను భోజనాలలో పీటలమీద వేంచేపు చేసి స్నానానికై దగ్గరలోఉన్న ఏటికి బయలుదేరాడు. అదే సమయములో దండ కమండల ధారులయిన ముగ్గురు సాధువులు అటువైపుకు రావడం తటస్థించింది. వారినిచూడగానే ధర్మయ్యకు ప్రాణంలేచివచ్చినట్లయింది. ఒక్క ఉరుకులో వారివద్దకువెళ్ళి ఆ పూటకు తన ఆతిథ్యం స్వీకరించుడని అభ్యర్థించాడు. దానికి వారు సమ్మతించారు. అతిథులను ఇంటికితోడ్కొనివచ్చాడు ఇంటిలో సుఖాసీనులచేసి తనములోతిరిగి వస్తానని చెప్పి తనవనిమీద వెళ్ళిపోయినాడు.

కాసేపటికి లోపల ధర్మయ్య చిట్టికుమారుడు పీటలమీదఉన్న పంచదార బొమ్మలను చూసి తల్లితో "అమ్మా నాకో సాధువును ఇవ్వవేఅని మారాం చేశాడు. దానికి ఆఇల్లాలు "ఇప్పుడు కాదు బాబూ, నాన్నవచ్చాకఇస్తారు. ఒక సాధువును నువ్వు తిందువు గాని, ఒక సాధువును నేనుతింటాను. మిగతా సాధువును నాన్న గారు తింటారు" అన్నది.

తల్లి-కొడుకుల ఈసంభాషణ చావుడిలో అభ్యాగతి కొరకై నిరీక్షిస్తున్న ముగ్గురుసాధువులకు వినిపించింది ఈ మాటలు చెవినబడగానే వారికి కంపరం పుట్టుకొచ్చింది. ప్రతిరోజు ఉంటే బలుసాకు తిని బ్రతకవచ్చునని కొని ఇంటి నుంచి బయటపడి పరుగు ప్రారంభించారు.

స్నానము ముగించుకొని వస్తున్న ధర్మయ్యకు దారిలో ఏకబిగిని పరుగిడుతున్న ఆ ముగ్గురు సాధువులు కనిపించారు. తన ఇంట విందారగించవలసిఉన్న వారు అలా భీతావహులై ఎందుకు పరుగెత్తవలసివచ్చిందో బోధపడక ఆయనకూడా వారినివెంబడిస్తూ పరుగెత్తాడు. ధర్మయ్య వెంటబడటం చూసి సాధువులు వేగంహెచ్చించారు. దండ కమండలాలను పైకం చినిరిపుచ్చి శక్తికొద్దీ పరుగుతీశారు. ధర్మయ్య కూడా ధోవతీ పైకి చెక్కి వడివడిగా పరుగెత్తాడు, కాసేపటికి సాధువులు ఇక పరుగెత్తలేక ఒకచోట సొమ్మసిల్లి పడిపోయారు. ధర్మయ్య తమను సమీపించాక "తినవయ్యా తిను, మీరు పిశాచాలని తెలియక మోసపోయి వచ్చాము" అని వగరుస్తూ అన్నారు.

ఈ మాటలు ధర్మయ్యకు ఆశ్చర్యం కలిగించాయి. "అయ్యా మీరు ఏమంటున్నారో బోధపడటంలేదు. నా తప్పిదమేమిటో దయచేసి సెలవియ్యండి," అని వేడుకున్నాడు,

"ఏమిటయ్యా అలా నంగనాచిలా మాట్లాడుతావు మవ్వు. నీభార్య, నీ కొడుకు-ముగ్గురూ ముగ్గురు సాధువులమ తింటారని నీ భార్యేగదటయ్యా అన్నది. అదృష్టం బాగుండి ఆ మాటలు చెవిన బడ్డాయి కాబట్టి సరిపోయింది. లేకపోతే ఈ పాటికి మీకు అపాయమై హరించివుండేవాళ్లం"అని వారు బదులు పలికారు.

సాధువుల మాటలువిన్న ధర్మయ్య వగలబడి నవ్వాడు. తనకార్య అన్న మాటలకు సంబంధించిన పూర్తివృత్తాంతాన్ని విశదీకరించాడు. సాధువులకు ప్రాణం కుదుటపడింది తమ తొందరపాటుకు ఎంతో విచారించారు. తమ అవివేక ప్రవర్తనకు ధర్మయ్యకు క్షమార్పణలు తెలుపుకున్నారు.

ధర్మయ్య ముగ్గురు అతిథులను ఇంటికి తీసుకొనివెళ్ళి ఘనముగా విందు చేసి సాదరంగా సాగనంపాడు.

-అన్నయ్య

అరువు-కిరాయ పద్ధతిపై అదనపు సహాయం

భారతదేశాని కందజేయ కెనడా నిర్ణయం

ఒట్టావా, డిసెం 1

చలికాలములో సైనికులకవసరమగు దుస్తులు, పారిశ్రామిక ముడిపదార్థాలతోపాటు యితరరక్షణ అవసరాలను అరువు-కిరాయ ఒడంబడికపై భారతదేశానికి అదనముగా సరఫరా చేయాలని కెనడా తలపెట్టిందని ప్రధాని డిఫెన్ బేకర్ మొన్న కెనడా పార్లమెంటులో తెలిపారు.

ప్రతిపక్ష సభ్యుడడిగిన ఒకప్రశ్నకు ఆయన సమాధానమిస్తూభారతదేశం-బ్రిటన్‌ల మధ్యకుదిరిన సైనికసహాయ ఒడంబడికనే కాము గూడా అనుసరించుట కాగుంటుందేమో తెలుసుకుని దుకుపరిశీలనజరుగుచున్నదనిచెప్పారు.

కొలంబో సమావేశంలోకి అన్నిదేశాలు పాల్గొంటాయట

కొలంబో, డిసెం 1

భారత-చైనా సరిహద్దు వివాద పరిశీలనకై సిలోన్ ప్రధాని శ్రీమతి బండారునాయకే కొలంబో సమావేశానికి ఆహ్వానింపబడిన 6 దేశాలూ అంగీకరించాయి.

సమావేశం డిసెంబర్ 10 వ తేదీకి వాయిదా వేయబడింది. డిసెంబర్ 10, 11 తేదీలందు 6 దేశాల ప్రతినిధులు సమావేశమై పరిష్కారమార్గాలన్వేషిస్తారు.

అరబ్ రిపబ్లిక్, ఘానా ప్రభుత్వాల పక్షాన విదేశీయాంగమంత్రి విదేశీయాంగ ఉపమంత్రి పాల్గొంటారట.

మోమిన్‌పేట సమితిలో వసూలయిన నిధి విరాళం

రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డికి సమర్పణ

హైద్రాబాదు, డిసెం 1

హైద్రాబాదు జిల్లా మోమిన్‌పేట పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం గతనెల 28న జరిగింది. రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలో ఏర్పడ్డ అవాంతర పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయోత్పత్తి అధికం చేయవలసిందని రక్షణ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేశారు. సమావేశ ప్రారంభంలో సమితి అధ్యక్షులు శ్రీ లాల్ రెడ్డి రాష్ట్ర మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డికి స్వాగతంచెప్పి రక్షణనిధికి విరాళముగా రూ. 18,600లు వర్షను సమర్పించారు.

హాయత్‌నగర్ బ్లాక్ సమితిలో నిధి సేకరణ

హాయత్‌నగర్ బ్లాక్‌లోరక్షణనిధికి రూ. 16,255లు విరాళముగా సమర్పించబడ్డాయి. నగలు, బంగారాలు చెవుల కమ్మల రూపములో బంగారము నవర్సు రక్షణ నిధికి విరాళాలుగా సేకరించబడ్డాయి. హాయత్‌నగర్ సమితికిచెందిన నాగోల్ గ్రామములో రక్షణ నిధికి రూ. 782-05 న. పై.లు నగదు 80 గ్రాములు బంగారు ఆభరణాలు నవర్సు సేకరించబడ్డాయి. ఈ విరాళాలుపై పాటిలో చేరివున్నాయి.

రక్షణబాండ్ల అమ్మకపు ఉద్యమం

మహబూబ్‌నగర్‌లో ప్రారంభం

మహబూబ్‌నగర్, డిసెం 1

జాతీయ రక్షణ నిధి సర్టిఫికెట్లను ప్రచారంలోకి తేవడానికి మహబూబ్‌నగర్‌లో ఒక ఉద్యమం ప్రారంభించబడినది. ఈ సందర్భములో గత నెల 29న జరిగినమహిళా సమావేశములో నేషనల్ సేవింగ్స్ స్కీం ప్రాంతీయ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ యుద్ధరంగంలో పనిచేయుటకు ప్రజలందరు వెళ్ళలేరన్నారు దేశరక్షణ కృషికి దోహదం చేయుటకయి ఇతోధికంగా విరాళాలిచ్చి తోడ్పడటం ప్రజల విధి అయివున్నదన్నారాయన. జాతీయ రక్షణ బాండ్లనుకొని రక్షణ కృషికి తోడ్పడవచ్చునన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

ప్రధానోపన్యాసిని శ్రీమతి ఒలీవియా హేమలత మార్టిన్ రక్షణ సర్టిఫికెట్లకొనుగోలు ప్రాముఖ్యం గురించి వివరించి వీటి వ్యాప్తికై తమ విరామ సమయాలలోకృషి చేయగలమన్నారు

జిల్లాఆర్గనైజర్ లియోనార్డురాజ్ కూడ సభలో ప్రసంగించారు.

నేషనల్ సేవింగ్స్ స్కీంప్రాంతీయ డైరెక్టర్ అబ్దుల్ హక్ నిన్నటి గత బుధవారంనాడు దేవర కదిరలోని అధికార అనధికార ప్రముఖులతో రక్షణ సర్టిఫికెట్లను ప్రజలు కొనేటట్లు చేయడానికి తీసుకోవలసినచర్యలనుగురించి సంప్రదింపులు జరిపారు.

గ్రామసహాయకుల శిక్షణ

కొల్లాపూర్ సమితి అధ్వర్యాన పెద్దడాగడ గ్రామంలో నిర్వహించబడ్డ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరంలో పరిసర గ్రామాలకు చెందిన 60 మందికిశిక్షణ యివ్వబడినది కొల్లాపూర్ సమితి అధ్యక్షులు వి. కృష్ణారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు.

ఎగుమతులమేరకు దిగుమతి సౌకర్యాలకు దరఖాస్తులు

బొంబాయి, డిసెం 1

ఎగుమతిచేసిన మాలు చేసేతవస్త్రాల మేరకు ముడిప్రత్తి రోల్ చార్రంగులు, టెక్సుటైల్ రసాయనికాల దిగుమతికి అనుమతిపొందే విధానము 1961 అక్టోబరు 18, 17 తేదీలలో జారీచేసిన వాణిజ్య ప్రకటనలో వివరించబడినదని టెక్సుటైల్ కమిషనరు కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఆ ప్రకటనలో యింకా యిలాఉంది. అట్టి అనుమతికోసం వచ్చేదరఖాస్తులు టెక్సుటైల్ కమిషనరు కాలూకు ప్రాంతీయ కార్యాలయాలు స్వీకరిస్తున్నవి. 1962 జూలై - సెప్టెంబరు పాదానికి దరఖాస్తులు యింతవరకూ పంపనివారు 1962 డిసెంబరు 15 లోగా చేరేట్లు టెక్సుటైల్ కమిషనరు కాలూకు ఆయా ప్రాంతీయ కార్యాలయాలకు పంపాలి.

రక్షణ ఉద్యోగుల పిల్లలకు విద్యారాయితీల మంజూరు

హైద్రాబాద్, డిసెం 1

సరిహద్దులలో పోరాటంలోనిమగ్నులైవున్న రక్షణ ఉద్యోగుల పిల్లలు, యీ ఆత్యయిక పరిస్థితిలో జరిగిన పోరాటంలో అసువులు బాసిన సైనికోద్యోగుల పిల్లలు విద్యా సంస్థలలో విద్యనభ్యసిస్తున్నట్లయితే వారికి జీతాలను మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయి.

అంతేగాక యోగ్యతలు, ఆర్థిక ప్రాతిపదికలపై ఇచ్చే స్టయిపెండులు, స్కాలర్‌షిప్పుల విషయములోకూడా యీరక్షణఉద్యోగుల పిల్లలకు ప్రాముఖ్యమునివ్వాలని కూడా ప్రభుత్వము ఉత్తర్వులిచ్చింది. ఈరక్షణ ఉద్యోగులలోకి సైన్యంలోవున్న జూనియర్ కమీషన్ ఆఫీసర్లు, వైమానిక, నౌకాదళాలలో అహోదాలకు సమానముగా వున్న వారు కూడా వస్తారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

సికింద్రాబాద్‌లోని లెక్కీ మరియు బి. ఎస్ హౌస్, రైల్వే వద్ద మ్యారీడ్ క్వార్టర్స్ మరియు ఫాలోవర్స్ క్వార్టర్లకు అదనపు కట్టడములు, మార్పులుచేయుటకు టెండర్లు యిచ్చుటకు దరఖాస్తులు కమాండర్ వర్క్స్ ఇంజనీర్, ఫోర్టు సెయింట్ జార్జి మద్రాసు-9చే 6-12-1962 వరకు తీసుకోబడును. అంచనా విలువ రు. 2.28 లక్షలు. ఇతర వివరములకు 1-12-1962 ఇండియన్ ప్రెస్ ఆర్గన్‌లో చూడండి.

DA - 281(21)/62

2 వ వారము!

వినోదావారి:

దేవదాస్

(కొత్తకాపి) (తెలుగు)

కా॥ నాగేశ్వరరావు, సావిత్రి, కె. వే. ఆర్. నాగేశ్వరరావు లలిత, పేకేటి.

సాగర్- హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—ఉదయ శ్రీ విడుదల.

8 వ సంయుక్త వారం!

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్తసంబంధం

(తెలుగు)

కా: సావిత్రి, ఎస్. టి. రామారావు, దేవిక, శాంతారావు, రేలంగి, రమణారెడ్డి, గిరిజ, సూర్యకాంతం.

దర్శకుడు: వి. మధుసూదనరావు. సంగీతం: ఘంటసాల

కమల్-హైద్రాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు రాజరాజేశ్వరి- వరంగల్. ఆలోక్- నిజామాబాద్

—ఈస్టిండియా విడుదల

6 వ సంయుక్త వారం!

విఠల్ ప్రొడక్షన్స్ వారి:

మదనకామరాజు కథ

(తెలుగు)

కా: శాంతారావు, రాజశ్రీ, మీనాకుమారి, రాజబాల, అనూరాధ.

దర్శకుడు: బి. విఠల ఆచార్య. సంగీతం: రాజన్ అండ్ నాగేందర్.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-30, 9-30

2వ వారం 6-12-62 నుండి శ్రీరామ-వరంగల్. శ్రీ ప్రభాత్-నిజామాబాద్

పూర్ణా పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం!

ఉత్తమ వినోద మునిచ్చు చిత్రం.

విక్రమ్ ప్రొడక్షన్స్

ఆశాజీవులు

కా॥ రమణమూర్తి, రేలంగి, రమణారెడ్డి, రాజశ్రీ, గిరిజ.

సంగీతం: విశ్వనాథం, రామమూర్తి

దీపక్ మహల్ (హైద్రాబాద్) రాజేశ్వర్ (సికింద్రాబాద్)

ఆటలు: 2-30, 6-00, 9-30

—నవయుగ.

నేటి రాత్రి నేటి రాత్రి

ఫిలిమ్‌సాగర్ సమర్పించు:

"ఢిల్లీ-కా-దాద"

దర్శకత్వం: ఆర్. ఎస్. తారా సంగీతం: ఎస్. దత్త

పాటలు: సహీర్, జాన్ - నిసార్ - అఖ్తర్

కా॥ షేక్ ముఖ్తార్, శేఖర్, సహీర, నిషి, ముక్రి.

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

నేడు, 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30.

మరియు లిబర్టీ నాందేడ్ పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ దీపక్ లాతూర్

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ విడుదల

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్
బేగంపేట

"టామ్ సీనియర్" మిల్లింగ్ మిషన్ అసెసరీస్ లెస్ H. P. మోటార్‌తో అమ్మకమునకుగాను 17-12-1962 సా॥ 3-0 గం॥లోపు మాకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములను మానేజింగ్ అకౌంట్స్ ఆఫీసర్ నుండి రు. 2/- చెల్లించి (వాపసు యివ్వబడును) పని రోజులలో ఉ॥ 10-0 గం. సా॥ 3-0 గం॥ మధ్యన పొందవచ్చును. పైన పేర్కొనబడిన వేళలలో మా కార్యాలయపు ఆవరణలో టెండర్ తరిగి వేసుకోవచ్చును. ఇతర వివరములకు సీనియర్ స్టోర్స్ ఆండ్ పర్చేయిస్ ఆఫీసర్, ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్, బేగంపేట వారితో సంప్రదించండి.

నేటి రాత్రి — నేటి రాత్రి

తస్వీరిస్తాన్ సమర్పించు:

మా బేటి

తా॥ నిరూపరాయ్, అమిత, మనోజ్‌కుమార్, విజయదత్. ఎ. ఎస్. తోషార్.

ఖసంత్ — హైదరాబాద్ | అలంకార్ — సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

11 వ వారము!

పద్మశ్రీ వారి:

సిరి సంపదలు

నిర్మాత: వి. వెంకటేశ్వర్లు

దర్శకత్వం: పి. పుల్లయ్య, బి. ఏ.

రాహత్ — హైదరాబాద్ | రీగల్ — హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—ఈస్టిండియా విడుదల

7-12-62 శుక్రవారం సా॥ 3-30కు విడుదల

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్

భార్యాభర్తలు

దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా॥ ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, పద్మనాభం, గిరిజ, సూర్యకాంతం, గుమ్మడి, రమణారెడ్డి.

దిల్ షాద్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—నవయుగ

హైదరాబాద్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్-హైదరాబాద్

టెలిగ్రాం: "అపెక్స్ బ్యాంక్" — ఫోన్: నెం. 4610

జాతీయ రక్షణనిధి పద్దుక్రింద

జమకట్టుటకు ప్రజలనుండి నగదు విరాళములు స్వీకరించబడును.

అట్టి విరాళములన్నిటికి వ్యక్తిగతముగా రసీదు పొందవచ్చును.

Edited printed and published by N. Nrotham Reddy M.A for the golkonda puablication Ltd at golkonda printing press Hyderabad(A.P)

రేడియో వార్తలు

హైదరాబాద్-ఎ
405.4 మీ (740 కిలోసై)

డిసెంబర్ 3 సోమవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, త్యాగరాజ దేవి కీర్తనలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ అహీర్, 7-45 వి.ఆర్.అధవాలే: తుమ్రీ భఖయి రవి, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 వి. జి. జోగ్: వయొలిన్, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండిరిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండిరిలే), 1-00ఇందిరామండి, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి పరె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి పరె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (హిందీ), 7-00 తె-వా, 7-15 బేగం అక్తార్: భజన్ 7-30 మం॥ కాలజగన్నాథరావు: వీణ, ఎస్. వెంకటరమణ: మృదంగం, 8-55 ఆంగ్లంలో, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 శాస్త్రీయ సంగీతం, 9-45 రసమయి (విజయవాడ నుండి రిలే), 10-00 విజయవాడపరె, 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు—బి
89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పరె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ పరె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాదు ఎ పరె, 12-10 లయచిత్రం: చతురస్రపుటి, 12-30 హైదరాబాద్ ఎ పరె, 2-00 వాతావరణ సూచన, ఇందిరామండి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ పరె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ పరె, 9-15 లలిత్ సంగీత్: ఎం. బాలమురళీకృష్ణ, యెంకిపాటలు, 9-30 హైదరాబాద్ ఎ పరె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

5 వ సంయుక్త వారం

కె. సి. మల్ హోత్రాస్:

టవర్ హౌస్

తా॥ షకీల, అజిత్,

దర్శకత్వం: ఎస్. ఎ. అన్సారి. — సంగీతం: రవి.

నౌరంగ్-హైదరాబాద్ (ఎయిర్ కండిషన్డు)

ఆటలు: 3-00, 6-15, 9-30

—రమేష్ ఫిల్మ్స్ విడుదల.

'ధర్మ మేవ జయంతి'

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య
(రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల మంత్రి)

చైనా దేశానికి దిక్కూదిశాణమూ తెలియకుండా పోయింది. భారతదేశం జాపటగా నిలిచింది. ప్రపంచదేశాల సమక్షాన చైనాను వెనుక దేముకువచ్చింది. ఐక్యరాజ్యసమితిలో చైనాకు కూడా సభ్యత్వమివ్వాలని. పాశ్చాత్య రాజ్యాలతో హోరాహోరీగా పోరాడింది. ఆఫ్రేషియా రాజ్యాల అభిప్రాయాలను, చైనాపట్ల సముఖంగా మార్చడానికి ప్రయత్నించింది. ఇవన్నీ చైనా మరిచిపోయింది. ఇండిపోటు దొంగ కన్నా అధమాదమంగా ప్రవర్తించింది. చరిత్ర పుటలను రక్తంతో నింపేసింది. పవిత్రహిమాలయసానువులను, తుపాకీ గుళ్ళతో అపవిత్రం చేసింది.

మన ప్రధాని గారన్నట్లు, చరిత్రలో, ఇంతటి నికృష్టమైన సామ్రాజ్యవాద తత్వం మరోచోట కనుపించదు. శత్రువులపట్ల మనం జాగ్రత్తగానే వుంటాం. మిత్రుల్ని సమాదరంతో చూస్తాం. కానీ మిత్రులు వేషంలో ఉన్న శత్రువుల విషయంలోనే, మనం పొరపాటు పడుతుంటాం. అదమరిచి ఉన్నప్పుడు ఈ దొంగ మిత్రుడు మనల్ని దెబ్బకొట్టాడు.

చైనాచరిత్ర ఆదినుండీ రక్తపంకిలంతో కూడుకొనిఉంది. గత 30సంవత్సరాలుగా చైనా ఏదోరకమైన యుద్ధంలో మునిగి తేలుతూనేఉంది. అంటే-ఇప్పటితరం చైనీయులందరూ, యుద్ధ వాతావరణంలో పుట్టి, అందులోనే పెరిగి, అక్కడే జీవిస్తున్నారన్న మాట. చైనాప్రజలందర్నీ నేను ఒకే దృష్టితో చూడటంలేదు. చైనా పాలకులు, తమప్రజల్ని పశువులకన్నా అధ్వాన్నంగా చూస్తున్నారు. ఒకప్పుడు పశ్చిమదేశాలలో ఉండే బానిస విధానం, ఈనాడు చైనాలో అక్షరాలా అమల్లోఉన్నదని. రాజాహఠీ వింగ్ వంటి ప్రముఖులు చెబుతున్నారు. అక్కడ కార్మికస్వాతంత్ర్యంగాని, సభాస్వాతంత్ర్యంగాని, పత్రికాస్వాతంత్ర్యంగాని నీతేమ. అన్నీ అధిప్రాయాలను పెకింగ్ నియంతలు తయారుచేసి ప్రజలబుర్రల్లో కుక్కుతున్నారు, అబద్ధాలను పుంఖానుపుంఖంగా సృష్టిస్తున్నారు. ప్రజలకు అసలు విషయాలు తెలియకుండా దాచిపెడుతున్నారు.

ఈనాడు చైనాలో కోట్లాదిప్రజలు తిండిలేక, మలమలా, పురుగుల్లా మాడిపోతుంటే పెకింగ్ నియంతలు, ఆకలిని తీర్చుకోమని, తుపాకులిస్తున్నారు. నిర్బంధంగా, కాన్ సెంట్రేషన్ కేంపుల్లో కుక్కుతున్నారు. ప్రజల గొడవ పట్టించుకొంటున్నవాడే లేకపోయాడు.

మనంకూడా అభ్యుదయదాయకమైన పంచవర్ష ప్రణాళికలు అసలు జరుపుకోకుండా ఆయుధోత్పత్తికే ప్రాధాన్యత నిచ్చిఉంటే, పరిస్థితి మరోలాగా ఉండేది. మనం ఆయుధాలకన్నా ఆహారం ముఖ్యమనుకొన్నాం. టాంకుల నిర్మాణంకన్నా, ఆనకట్టలు ముఖ్యమనుకొన్నాం. మందుగుండు సామగ్రికన్నా, ఔషధాలు చాలా అవసరమనుకొన్నాం. బాంబులు తయారుచేయడంకన్నా, చక్కనిపాటలు వేసుకోవడం మంచిదనుకొన్నాం. ఈనిర్ణయాలు తప్పని ఎవ్వరూ అనరు. అనుకోరు కూడాను.

ఏయుగంలో చూచినా, పైశాచిక శక్తులు ప్రప్రథమంలో కొంత విజయాన్ని సాధించిన ఉదాహరణలున్నాయి. పురాణ యుగంలో దేవాసురుల యుద్ధంచూస్తే అసురులధాటికి అగలేకదేవతలు వెనుకంజ వేశారు. ఇది అవజయంకాదు. ఆదేవతలేతిరిగి రాక సుఖాలో హోరాహోరీగా పోరాడి, వారిని నాశనంచేశారు. నరకాసురుడు కూడా మొట్టమొదట శ్రీకృష్ణుడంతటి మహామహుణ్ణి మూర్ఛపోగొట్టాడు. చివరికి ధ్వంసమయి పోయాడు. ఈసందర్భంలో మనం విన్‌స్టన్ చర్చిల్ అన్నమాటల్ని ఒకసారి జ్ఞాపకంచేసుకోవడం అవసరం. రెండవ ప్రపంచ యుద్ధాన్ని గురించి "ప్రజాస్వామిక దేశాలు, కొన్నిపోరాటాల్లో ఓడిపోతాయి. కానీ మొత్తం యుద్ధంలో విజయాన్ని సాధిస్తాయి" అన్నారొక సారి. చరిత్ర ఈవిషయాన్ని రుజువు చేసింది. హిట్లర్, ముస్సోలినీలు, ప్రపంచాన్నంతా కబళించాలనుకొని, సమూలముగా తుడిచిపెట్టుకుపోయారు. పెకింగ్ నియంతలు కూడా అదేమార్గములో ప్రయాణంచేస్తున్నారు.

ఈఅత్యవసర పరిస్థితిలో పొరుగునా మనం నిర్వహించవలసిన బాధ్యత లెన్నోఉన్నాయి. శాంతిభద్రతల పరిరక్షణకోసం, ప్రభుత్వం తగిన చర్యలన్నీ తీసుకొన్నది. ఇంకా తీసుకొంటుంది కూడా. ఆహారధాన్యాలు, వస్త్రాలు, మందులు, ఇతర అత్యవసర పదార్థాలను పరిమితంగా వాడుకోవడం అవసరం. సరిహద్దులవద్ద నున్న మన సైనికులకివన్నీ కావాలి. కృత్రిమంగా ధరలు పెంచినవారిని ప్రభుత్వం అతి తీవ్రంగా శిక్షిస్తుంది. ఏకొంత మందిలాభాలకోసమో, అశేషప్రజానీకం బాధలుపడేస్థితివి సహించడమన్నది అసంభవం ముఖ్యంగా వ్యవసాయదారులు, కార్మికులు, తమ దేశభక్తిని మరొకసారి ప్రదర్శించవలసిన తరుణమిదే! ఉత్పత్తిని అధికంచేయండి. ప్రభుత్వం మీకృషికి తప్పకుండా సహాయపడుతుంది. వ్యవసాయదారులకు నేను ప్రత్యేకంగాచేసే విజ్ఞప్తి ఏమిటంటే-దేశానికి అన్నదాతలు మీరే! మీపంట నుండి ఎకరానికి ఒక్కబస్తా ధాన్యం చొప్పున జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇవ్వ వలసిందని అభ్యర్థిస్తున్నాను. ఆశీస్సులతో మీరు చేసే ఈ అన్నదానం, మన సైనికుల నైతిక స్థాయిని మరింత పెంపొందిస్తుంది.

ఇది మనకు జీవన్మరణ సమస్య. ప్రతి భారతీయుడూ, యథోచితంగా దేశ రక్షణకు కృషి చేయాలి. ధన, ధాన్య, కాంచన యాపాలలో విరాళాలివ్వండి. మంచు కొండల్లో, తుంచు జలల్లో, మన సరిహద్దుల్ని కాపాడుతున్న సైనికులకు ఉన్ని దుప్పట్లు, దుస్తులు ఇవ్వండి. పండిన ఆహారపదార్థాలను పంపండి. సహాయం ఎంత చిన్నదయినా సరే- అది మన సరిహద్దుల రక్షణకు పటిష్టం చేస్తుంది.

ధర్మము జయిస్తుంది. అధర్మము రూపుమాపి పోతుంది. మనది ధర్మపక్షం. ప్రపంచ ప్రజాస్వామిక దేశాలన్నీ ఈ వాదు మనను సమర్థిస్తున్నాయి. మనకు స్నేహ హస్తాలను చాపుతున్నాయి. భారతజాతి, ద్విగుణీకృతోత్సాహంతో పొంగిపోతుంది. ఈ మహాప్రవాహంలో చైనా నియంతలు మునిగిపోక తప్పదు.

అంతిమ విజయం మనదే! ప్రతి వారూ ప్రళయంనునిలా విజృంభించండి! దేవదత్తాలను పూరించి మాతృభూమిని శత్రునిర్మూలం చేయండి.

4 గురు పోలీసు అధికారులకు పదకాల బహూకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పోలీసు ఆఫీసర్లకు, త్రిపురాకు చెందిన ఇద్దరు పోలీసు ఆఫీసర్లకు వారు ప్రదర్శించిన ధైర్య సాహసాలకు పరిగణనగా రాష్ట్రపతి పోలీసు పతకాలు బహూకరించినట్లు నేటి గెజిట్ లో పకటించబడింది.

ఆఫీసర్లు వీరు:- శ్రీ ఆశాషీలామా సాయుధ పోలీసు అసిస్టెంటు సబ్ ఇన్స్పెక్టరు, త్రిపురా; శ్రీ విశ్వేశ్వర్ పాండేజీ, కాన్‌స్టేబుల్, త్రిపురా పోలీసు శాఖ, త్రిపురా; శ్రీ కాలీ సింగ్ వర్మ, పోలీసు సూపరింటెండెంటు, తెరై ల్లి, ఉత్తర ప్రదేశ్; శ్రీ మహారాజ్ సింగ్, పోలీసు ఇన్ స్పెక్టర్ తెరైల్లి, ఉత్తర ప్రదేశ్.

ఈ ఆఫీసర్లు అసాధారణమైన విధి నిర్వహణ దీక్ష, ధైర్య సాహసాలు, సమయస్ఫూర్తి ప్రదర్శించినందుకు వారికి పతకాలు బహూకరించబడినవి అని వెల్లడించబడింది.

వెండి బంగారు రేటు

సమబాగ్రిల రాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెంబర్ - 4890

హైదరాబాద్, డిసెం 1

బంగారము	99-00
తోలా చీప్	99 50
నవరసు	78-00
వెండి [1.కిలో]	190-00
చిల్లర 10 గ్రాములు	2-00

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని: (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 వేటి విశేషం, 7-35 వి.రమణకుమారి, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ పరె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 వాద్య సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వి. రమణకుమారి 1-30 భక్తి గీతాలు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరీ [హైదరాబాద్ నుండి రిలే], 8-55 ఆంగ్లంలో, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-30 వీణపై రాగప్రస్తారం: రామపరపు సుబ్బారావు, వాద్యబృందము సహా, 9-45 రసమయి, 10-00 భక్తి రంజని, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కూరగాయల అధికోత్పత్తి ఉద్యమం
నగరంలోని కాలనీలలో నిర్వహణ

హైదరాబాద్, డిసెం 1

శాంతినగర్ కాలనీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన కూరగాయల అధికోత్పత్తి ఉద్యమం నిన్న ప్రారంభించబడినది.

తోటపని నిర్బంధకాలనీలోని యింటింటికి తిరిగి యింటి పెరడులలో [ఖాళీ జాగాలలో] కూరగాయలు పండించవలసిందని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేయడమే కాక కూరగాయల విత్తనాలను మొక్కలను కూడ వారికి అందచేశారు. నాయంత్రం కూరగాయలు పండించే విధానము గురించి తెలిపే తరగతులు కాలనీలో ప్రదర్శించబడ్డాయి.

వ్యవసాయ శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ యం. శ్రీరాములు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ డా॥ వెంకట్ రామారెడ్డి, తదితర అధికారులు అనధికారులు మొదలైవారు యీకార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదేమాదిరి కార్యక్రమాలు నగరములోని వివిధ ప్రాంతాలకు చెందినకాలనీలలో నిర్వహించ బడుతున్నవి. ప్రభుత్వ తోటపని నిపుణులు నగరంలోని చిన్న పెద్ద స్థాయిలకు చెందిన కూరగాయల తోటలకు వెళ్ళి కూరగాయల ఉత్పత్తిని అధికం చేయడానికి అవసరమయిన ప్రోత్సాహము యిస్తున్నారు. వెంకటేశ్వరజాయింట్ ఫార్మింగ్ సొసైటి నగరానికి 18 మైళ్ల దూరంలో 3 పండల యకరాల భూమిని సేకరించి దానిలో భారీ యెత్తున కూరగాయలు ఉత్పత్తి చేయటం ప్రారంభించింది.

హైదరాబాదు వ్యవసాయతోటపని సంస్థ, కూరగాయలు పండించుటకుఅవసరమయ్యే యెరువులను కెమికల్స్ మొదలయిన వాటిని సరఫరా చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. విరివిగా కూరగాయలు పండించి దేశానికి వుపయోగ పడాలి అన్నప్రత్యేక కథ పత్రాలు ప్రజలకు త్వరలో అందచేయ బడతాయి. ఎ. ఎస్. ఎస్.



మెసర్స్ కళ్యాణ్ సూర్యనారాయణ కమిషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్ ఫోన్ నెం 4412

హైదరాబాద్, డిసెం 1

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)	
పాలకుర్రలు బియ్యం	52-00 57-00
గుజ్జులు	59-00 60-00
నెం. 19 నెంబర్లు	46-00 49-00
దొడ్డుబియ్యం	48-00 45-00
జంగి	42-00 44-00
పానకరాలు	47-00 50-00
అంగారుతీగెలు	69-00 64-00
గొట్టెబియ్యం	40-00 42-00
24 నెంబర్లు	68-00 65-00
ఎస్. కె. కె. బియ్యం	61-00 62-00
పాంబర్లు	62-00 68-00
వరంగల్ పాంబర్లు	65-00 76-00
కుసుమబియ్యం	58-00 59-00
పచ్చజొన్నలు	81-00 83-00
చట్టిజొన్నలు	39-00 44-00
తెల్లజొన్నలు	49-00 58-00
నమపు	174-00 176-00
యెల్లిగడ్డ	95-00 101-00
తెల్లనువ్వులు	100-00 115-00
ఆముదాలు	50-00 60-00
ధనియాలు	45-00 62-00
పసుపులు	62-00 65-00
ఇలాతిపల్కు పంజి	60-00 68-00
ఇలాతిపల్కు చిన్నది	60-00 68-00
జన్‌సిగోధుమలు	64-00 72-00
కందులు పెద్దవి	48-00 50-00
కందులు చిన్నవి	44-00 46-00
మినుములు	59-00 64-85
సెనగలు	45-00 47-50
పెసలు	44-00 46-00
ఉలవలు	82-00 88-00
తెల్లం	47-00 58-00
మిరపకాయలు	185-00 295-00
చింతపండు	80-00 118-00
పుల్లగడ్డ	22-00 29-50
శర్బతి గోధుమలు	48-00 61-00
పత్తిగింజలు	38-00 40-00
కందిపప్పు పెద్దది	72-00 74-00
కందిపప్పుచిన్నది	66-00 70-00
సెనగపప్పు	50-00 58-00
మినుపపప్పు	88-00 91-00
పెసరపప్పు	62-00 64-00
పట్టుకూనె 10కిలోలు	15-50 15-68
కల్లుతీండి	24-50 24-75

ఈ ప్రకారము యీ రోజుఅయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

ఎయిర్ ఇండియా బోయింగ్ విమానానికి ప్రమాదం

బొంబాయి, డిసెం 1

నేటి సాయంత్రం శాంతాక్రజ్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా బోయింగ్ 707 జెట్ టైపర్‌లో మంటలు చెలరేగి విమానం పనికాకుండా అయింది. ఆ విమానం ఢిల్లీకి బయలుదేరి వస్తుంది. ఎవరికి ఎట్టి ప్రమాదం సంభవిస్తే లేదు. ఫ్లయిట్ ఇంజనీర్ సాల్జాబాకి స్వల్ప గాయాలు తగిలినవి.

నిరాశ చెందక

వెంటనే మీ సీట్లను బుక్ చేసుకోండి

జాతీయావసరమునకు

సర్వస్వము త్యాగముచేయవలసిన నేటి పరిస్థితికి దీటు మానండి

ఈ మహత్తర జాతీయ కార్యక్రమమును విజయము చేయుటవల్ల మీ దీవెనిరమణ నెరవేరును

జంటనగరములలోని ప్రేక్షకులకు స్వర్ణావకాశం



లతామంగేష్కర్ & ఆశా భోస్లే

శాస్త్రీయమైన సంగీతం కలవండి.

హృదయనాథ్ మంగేష్కర్ బృందము

మరియు

ఉషా & మీనాలతో జీవకళానృత్యములు

జానీ విస్కీ

విశేష కార్యక్రమం

నిజాంకాలేజీ గ్రౌండ్‌లోని షామియానా క్రింద

9-12-1962 సా॥ 6-0 గం॥

సౌండ్: ఫేమస్ ఫిలిమ్ సౌండ్ రికార్డిస్ట్ మినోకర్

అడ్వాన్స్ రిజర్వేషన్: రు. 25/- రు. 15/- రు. 10/-

(1) ఇండియా కాఫీహౌస్ చిక్కడపల్లి (2) బాస్ & కంపెనీ (ఆబిడ్స్ రోడ్) (3) క్వాలిటీ, (హైదరాబాద్ & సికింద్రాబాద్) (4) కాశీ విశ్వనాథ్ హోటల్: (హైదరాబాద్ & సికింద్రాబాద్) (5) కాశీ విశ్వనాథ్ సుల్తాన్‌బజార్. (6) సేఫ్ గ్లాస్‌వూర్ట్ (పత్తర్‌గట్టి) (7) కె. కె. హోటల్ (అఫ్జల్‌గంజ్) (8) ఫెడరల్ స్టోర్స్ (సనత్‌నగర్) (9) రాయల్ హోటల్ (బాంపల్లి) (10) మెహతా బ్రదర్స్ (క్యాంప్ వీధి) (11) కెనరాబ్యాంక్ (రాష్ట్రపతిరోడ్) 12. అల్పాహోటల్ (సికింద్రాబాద్) (13) వి. వి. డేరా (అశోక్ ప్రేమ్ & కంపెనీ) మహాత్మాగాంధీ రోడ్. (14) మెయిన్ ఆఫీసు: యునైటెడ్ సేల్స్ & సర్వీసు (హైదరాబాద్) కంపెని నిజాం సుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్, పత్తేమైదాన్ రోడ్.

ఫోన్ నెం: 88498.

7-12-62 శుక్రవారం విడుదల

అత్యద్భుత దృశ్యములతో గల ఆకర్షణీయ వినోద చిత్రం

నవ్‌కళానికేతన్స్ సమర్పించు:

హవా మహల్

(పాటలు అరు నృత్యములు కలర్‌లో)

HAWA MAHAL

తా॥ రంజన్, హెలెన్, శివారి, బాబురాజ్.

దర్శకత్వం: బి. జి. పాటిల్ — సంగీతం: అబినాష్‌వ్యాస్

స్టేట్ — తాజ్ మహల్ — అమర్

హైదరాబాద్ — మల్లేపల్లి — చిల్కలగూడ

షీష్ మహల్ - అమీర్‌పేట

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

7-12-62 శుక్రవారం మ॥ 12-15 గం॥ నుండి విడుదల

పద్మినీ పిక్చర్స్ (మద్రాసు)

దిల్ తేరా దీవాన

దర్శకత్వం: బి. ఆర్. పంతులు — సంగీతం: శంకర్ జైకిషన్

తా॥ సమ్మిళపూర్, మాలాసిన్హా, మహమూద్, సుశీల, ప్రాణ్ & ఓంప్రకాష్.

జిమ్ ఖాన్ — అలంకార్

(పర్ కండిషన్) హైదరాబాద్ — సికింద్రాబాద్

డిసెంబర్ 7 నుండి 9 వరకు 4 ఆటలు

12-15, 3-30 6-30, 9-30,